

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1

No: KNL/3`78(D)/2026`2028

Published From : KURNOOL circulated at Nandyal,Srikakulam,VishakaPatanam,Vijayanagaram,East Godavari ,West Godavari, Krishna, Guntur,Prakasam, Nellore,Chittoor, Kurnool,Kadapa,Anantapuram, Hyderabad

ఎడిటర్ : ఎం. మహేష్ యాదవ్ సంపుటి -14 సంచిక - 201 పేజీలు - 08 వెల - 05/-

శనివారం 18-07-2026


జ్యూస్‌లో పురుగులు.. కీసరలో కలకలం



## భారత్‌పై ఫిర్యాదు.. ఖర్చు మొత్తం భరిస్తున్న పాక్..
# సింధు జలాల వివాదంలో ట్విస్ట్



● విచారణను బహిష్కరించిన భారత్ ● భారత ఖర్చులనూ చెల్లిస్తున్న పాక్ ● ఇప్పటి వరకు రూ.5.2 కోట్లకు పైగా ఖర్చు ● మున్ముందు మరింత పెరగనున్న భారం

భారత్‌పై అంతర్జాతీయ మధ్యవర్తిత్వ సంస్థను ఆశ్రయించిన పాకిస్థాన్‌కు ఇప్పుడు అదే కేసు భారంగా మారింది. సింధు జలాల ఒప్పందానికి సంబంధించిన

2



2

## జులై 20 వరకు బతుకుతా.. లేదంటే దెయ్యంగా తిరిగొస్తా:
# సోనం వాంగ్‌చుక్

జులై 20 వరకు దీక్ష కొనసాగిస్తానన్న వాంగ్‌చుక్

విఫలమైతే దెయ్యంగా వస్తానంటూ వ్యాఖ్య

20న ర్యాలీలో పాల్గొనాలని పిలుపు

20వ రోజుకు చేరిన వాంగ్‌చుక్ నిరాహార దీక్ష

జులై 20 వరకు తాను ఎలాగైనా బతుకుతానని..

# రొయ్య మేత ధరల తగ్గింపుపై చర్యలు తీసుకోండి



-రూ.100 కోట్లతో ప్రాన్ ప్రొడ్యూసర్స్ కమిటీ ఏర్పాటుకు మద్దతివ్వండి

- ఆక్వా ఉత్పత్తుల ఎగుమతులకు సహకరించండి
- పొగాకు రైతులను తక్షణం ఆదుకోవాలి
- హార్టీకల్చర్ హబ్‌కు నిధులు ఇవ్వండి
- మేధో మథన కేంద్రంగా ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్



అమరావతి, జూలై 17: రొయ్యల మేత తయారీకి ఉపయోగించే ముడి పదార్థాలను స్థిరీకరించేందుకు కేంద్రం విధానపరమైన నిర్ణయం తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు విజ్ఞప్తి చేశారు. రొయ్యల మేతకు వినియోగించే ముడి సరుకుల ధరలు విపరీతంగా పెరగటం ఆక్వా సాగుపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తోందని ముఖ్యమంత్రి వివరించారు. ఈ కారణంగా సముద్ర ఉత్పత్తుల ఎగుమతులపై ప్రతికూల ప్రభావం పడుతోందని స్పష్టం చేశారు. శుక్రవారం అమరావతిలోని క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ భేటీలో రాష్ట్రానికి సంబంధించిన వివిధ అంశాలను కేంద్రమంత్రి దృష్టికి సీఎం తీసుకొచ్చారు. లక్షలాది మంది రైతులు, కార్మికులు, ప్రాసెసింగ్ కేంద్రాలు, ఎగుమతి దారులు, హేచరీలు, మేత తయారీ దారులు ఇతర అనుబంధ రంగాలకు ఆక్వా పరిశ్రమ ఉపాధి కల్పిస్తోందని సీఎం వివరించారు.

# భారత్‌లో సరికొత్త శకం..

## తొలి హైడ్రోజన్ రైలును ప్రారంభించిన ప్రధాని మోదీ

- హర్యానాలో తొలి హైడ్రోజన్ ఫ్యూయల్ సెల్ రైలుకు పచ్చజెండా ఊపిన ప్రధాని
- జింద్-సోనిపట్ మధ్య పరుగులు పెట్టనున్న హైడ్రోజన్ రైలు
- హర్యానాలో రూ.12,470 కోట్లకు పైగా విలువైన జాతీయ రహదారుల ప్రాజెక్టులకు శ్రీకారం
- ఢిల్లీ-కత్రా మధ్య ప్రయాణ సమయాన్ని 14 నుంచి 6 గంటలకు తగ్గించనున్న కొత్త ఎక్స్‌ప్రెస్‌వే
- కురుక్షేత్రలో ఎలివేటెడ్ రైల్వే ట్రాక్, కొత్త మెడికల్ కాలేజీలను జాతికి అంకితం



స్వచ్ఛ ఇంధన రవాణా రంగంలో భారతీయ రైల్వే చారిత్రక ముందడుగు వేసింది. దేశంలోనే తొలి హైడ్రోజన్ ఫ్యూయల్ సెల్ రైలును ప్రధాని నరేంద్ర మోదీ ఈరోజు హర్యానాలో జెండా ఊపి ప్రారంభించారు. పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో రూపుదిద్దుకున్న ఈ రైలు, తన ప్రయాణానికి అవసరమైన విద్యుత్‌ను హైడ్రోజన్‌ను ఉపయోగించి స్వయంగా ఉత్పత్తి చేసుకుంటుంది. కేవలం నీటి ఆవిరిని మాత్రమే విడుదల చేస్తూ పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తుంది. ఈ 10 కోచ్‌ల రైలు హర్యానాలోని జింద్, సోనిపట్ మధ్య 90 కిలోమీటర్ల దూరాన్ని కేవలం రెండు గంటల్లో పూర్తి చేస్తుంది. 3,200 హార్స్‌పవర్ సామర్థ్యంతో పనిచేసే ఈ రైలు, ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన హైడ్రోజన్ రైళ్లలో ఒకటిగా నిలిచింది. ఈ ఘనతతో హైడ్రోజన్ రైళ్లను

మిగతాది 2లో

## 70 ఏళ్ల చరిత్రలో గోదావరికి ఇంత తక్కువ
# ఇన్‌ఫ్లో ఇదే తొలిసారి

ధవళేశ్వరం నుంచి బైక్‌పై ప్రయాణించిన నిమ్మల



గోదావరి సెంట్రల్ డెల్టా కాలువల వెంబడి కొనసాగిన పర్యటన

నీటి ఎద్దడిని అధిగమించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు వెల్లడి

వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో సాగునీటి నిర్వహణను పర్యవేక్షించేందుకు ఏపీ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు బైక్‌పై ప్రయాణించారు. ధవళేశ్వరం బ్యారేజ్ నుంచి కొత్తపేట, పి.గన్నవరం, అమలాపురం, ముమ్మిడివరం నియోజకవర్గాల్లోని గోదావరి సెంట్రల్ డెల్టా కాలువల వెంబడి ఆయన పర్యటన సాగింది. ఈ సందర్భంగా లాకుల నీటిమట్టాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

మిగతాది 2లో



2

## వైసీపీ ప్రభుత్వం చేసిందే ఇప్పుడు కూటమి
# ప్రభుత్వం చేస్తోంది

● అమ్మఒడి ఒక్క బిడ్డకే ఇచ్చి వైసీపీ మోసం చేసిందన్న షర్మిల ● కూటమి ప్రభుత్వం కూడా తల్లులను మోసం చేస్తోందని విమర్శ ● మిగతా 20 లక్షల మంది బిడ్డలకు పథకాన్ని అందజేయాలని డిమాండ్

కూటమి ప్రభుత్వంపై ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల తీవ్ర విమర్శలు గుప్పించారు. "తల్లికి వందనానికి పంగనామం-

# బీఆర్ఎస్ 'యువ
## సంగ్రామ సభ'కు షరతులతో హైకోర్టు గ్రీన్ సిగ్నల్

శాంతిభద్రతలకు విఘాతం కలిగించకుండా నిర్వహించుకోవాలని స్పష్టమైన షరతులు

- రేపటి బీఆర్ఎస్ 'యువ సంగ్రామ సభ'కు హైకోర్టు అనుమతి
- శనివారం సరూర్‌నగర్ స్టేడియంలో భారీ బహిరంగ సభ
- పోలీసులు అనుమతి నిరాకరించడంతో కోర్టును ఆశ్రయించిన బీఆర్ఎస్




భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) శనివారం హైదరాబాద్‌లో నిర్వహించ తలపెట్టిన 'యువ సంగ్రామ సభ'కు తెలంగాణ హైకోర్టు షరతులతో కూడిన అనుమతి మంజూరు చేసింది. సరూర్‌నగర్ స్టేడియంలో జరగనున్న ఈ సభకు పోలీసులు అనుమతి నిరాకరించడంతో, బీఆర్ఎస్ శుక్రవారం హైకోర్టును ఆశ్రయించింది. లంచ్ మోషన్ పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా సభ నిర్వహించాలని స్పష్టం చేస్తూ అనుమతించింది.

మిగతాది 2లో

# ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం సరికొత్త హెల్త్ స్కీమ్

● తెలంగాణలో న్యూ ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్ (చీజుసూ) ప్రారంభం ● ఉద్యోగులు, పెన్షనర్లు సహా 17.88 లక్షల మందికి లబ్ధి ● రాష్ట్రంలోని 1000కి పైగా ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో నగదురహిత వైద్యం

తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు చిరకాలంగా నిరీక్షిస్తున్న 'న్యూ ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్' (ఎన్ఈహెచ్ఎస్) శుక్రవారం లాంఛనంగా ప్రారంభమైంది. హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఈ పథకానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎంప్లాయీస్ హెల్త్ కేర్ ట్రస్ట్ (జుఎజు) అధికారిక పత్రాలతో పాటు, చీజుసూ వెబ్ పోర్టల్, డిజిటల్ హెల్త్ కార్డులను వారు ఆవిష్కరించారు. ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 4.39 లక్షల మంది ఉద్యోగులు, 3.62 లక్షల మంది పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులతో కలిపి మొత్తం 17.88 లక్షల మందికి లబ్ధి చేకూరనుంది.

మిగతాది 2లో

# ఓటర్ల జాబితా సవరణ:
## తెలంగాణలో 60 శాతం డిజిటలైజేషన్ పూర్తి

తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ వేగవంతం

రాష్ట్రవ్యాప్తంగా 60 శాతం డిజిటలైజేషన్ పూర్తయినట్టు వెల్లడి

గ్రామీణ ప్రాంతాల్లో 80, పట్టణాల్లో 45 శాతం పురోగ

మిగతాది 2లో

# జులై 20 వరకు బతుకుతా.. లేదంటే దెయ్యంగా తిరిగొస్తా: సోనం వాంగ్‌చుక్

జులై 20 వరకు తాను ఎలాగైనా బతుకుతానని..



లేదంటే దెయ్యంగా తిరిగి వస్తానని సామాజిక కార్యకర్త, విద్యావేత్త సోనం వాంగ్‌చుక్ అన్నారు. జంతర్‌మంతర్‌లో కొనసాగుతున్న తన నిరవధిక నిరాహార దీక్షను జులై 20 వరకు కొనసాగిస్తానని స్పష్టం చేశారు. ఆ రోజు నిర్వహించే 'సంసద్ చలో' ర్యాలీలో స్వయంగా పాల్గొంటానని ప్రకటించాడు. ఒకవేళ ఆ ఉద్యమం ఆశించిన స్థాయిలో విజయవంతం కాకపోతే దెయ్యంగా తిరిగి వస్తానని వ్యాఖ్యానించాడు. విద్యా వ్యవస్థలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ వాంగ్‌చుక్ నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్నారు. శుక్రవారానికి ఆయన దీక్ష 20వ రోజుకు చేరుకుంది. మరోవైపు కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఆందోళన 28వ రోజుకు చేరుకుంది. జులై 20న పార్లమెంట్ వరకు చేపట్టనున్న భారీ ర్యాలీని ఈ ఉద్యమంలో కీలక ఘట్టంగా నిర్వాహకులు భావిస్తున్నారు. అదే రోజున పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ప్రారంభం అవుతాయని తెలుస్తోంది. జంతర్‌మంతర్‌లో మద్దతుదారులను ఉద్దేశించి మాట్లాడిన వాంగ్‌చుక్.. తన శరీరం బలహీనపడినా మనోబలం మాత్రం ఏమాత్రం తగ్గలేదని చెప్పాడు. అదే ఉత్సాహంతో జులై 20న అందరూ పార్లమెంట్‌కు శాంతియుతంగా తరలిరావాలని పిలుపునిచ్చాడు. ప్రజాస్వామ్య దేవాలయమైన పార్లమెంట్‌లో తమ వినతిని వినిపిద్దామని పేర్కొన్నాడు. తన దీక్ష విరమించాలని కోరడం కంటే ర్యాలీలో పాల్గొని ఉద్యమానికి బలం చేకూర్చాలని ప్రజలను కోరాడు.

---

# భారత్‌లో సరికొత్త శకం.. తొలి హైడ్రోజన్ రైలును ప్రారంభించిన ప్రధాని మోదీ

ప్రయాణానికి అవసరమైన విద్యుత్‌ను హైడ్రోజన్‌ను



ఉపయోగించి స్వయంగా ఉత్పత్తి చేసుకుంటుంది. కేవలం నీటి ఆవిరిని మాత్రమే విడుదల చేస్తూ పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తుంది. ఈ 10 కోచ్‌ల రైలు హర్యానాలోని జింద్, సోనిపట్ మధ్య 90 కిలోమీటర్ల దూరాన్ని కేవలం రెండు గంటల్లో పూర్తి చేస్తుంది. 3,200 హార్స్‌పవర్ సామర్థ్యంతో పనిచేసే ఈ రైలు, ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన హైడ్రోజన్ రైళ్లలో ఒకటిగా నిలిచింది. ఈ ఘనతతో హైడ్రోజన్ రైళ్లను నడుపుతున్న అతికొద్ది దేశాల సరసన భారత్ చేరింది.

### రూ.12,470 కోట్లతో రహదారుల అభివృద్ధి

ఈ కార్యక్రమంతో పాటు హర్యానాలో రూ.12,470 కోట్లకు పైగా విలువైన పలు జాతీయ రహదారుల ప్రాజెక్టులను ప్రధాని మోదీ జాతికి అంకితం చేసి, మరికొన్నింటికి శంకుస్థాపన చేశారు. ఇందులో భాగంగా సుమారు రూ.9,680 కోట్ల వ్యయంతో నిర్మించిన 158 కిలోమీటర్ల పొడవైన ఢిల్లీ-అమృత్‌సర్-కత్రా ఎక్స్‌ప్రెస్‌వేను ప్రారంభించారు. ఈ గ్రీన్‌ఫీల్డ్ కారిడార్ వల్ల ఢిల్లీ-కత్రా ప్రయాణ సమయం 14 గంటల నుంచి 6 గంటలకు, ఢిల్లీ-అమృత్‌సర్ ప్రయాణ సమయం 8 నుంచి 4 గంటలకు తగ్గనుంది. ఇది వైష్ణోదేవి యాత్రికులకు, పర్యాటకులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. అదేవిధంగా అంబాలా-కాలా అంబ్, జింద్-గోహానా జాతీయ రహదారులను కూడా జాతికి అంకితం చేశారు. జింద్-గోహానా రహదారి వల్ల ప్రయాణ సమయం రెండు గంటల నుంచి 40 నిమిషాలకు తగ్గనుంది. హాన్సీ-బరవాలా రహదారి విస్తరణ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు.

### వైద్యం, మౌలిక సదుపాయాలకు పెద్దపీట

కురుక్షేత్ర నగరంలో రైల్వే క్రాసింగ్‌ల వద్ద ట్రాఫిక్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు నిర్మించిన ఎలివేటెడ్ రైల్వే ట్రాక్‌ను కూడా ప్రధాని ప్రారంభించారు. ఇది రైలు, రోడ్డు రవాణా వ్యవస్థల సామర్థ్యాన్ని పెంచుతుంది. రాష్ట్ర ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేసే దిశగా భివానీలోని పండిట్ నేకీ రామ్ శర్మ ప్రభుత్వ వైద్య కళాశాల, నార్నౌల్‌లోని మహర్షి చ్యవన్ మెడికల్ కాలేజీ, రావు తులారామ్ ఆసుపత్రిని జాతికి అంకితం చేశారు. ఈ సంస్థల ద్వారా హర్యానాలో వైద్య విద్య, ఆరోగ్య సేవలు మరింత అందుబాటులోకి రానున్నాయి. వీటితో పాటు సిక్కు గురువుల చరిత్ర, వారి త్యాగాలు, దేశ సంస్కృతికి వారు అందించిన సేవలను ఆధునిక టెక్నాలజీతో ప్రదర్శించేందుకు కురుక్షేత్రలో నిర్మించనున్న సిక్కు మ్యూజియానికి ప్రధాని శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టులన్నీ హర్యానా సమగ్రాభివృద్ధికి దోహదం చేస్తాయని ప్రభుత్వం పేర్కొంది.

# భారత్‌పై ఫిర్యాదు.. ఖర్చు మొత్తం భరిస్తున్న పాక్..
# సింధు జలాల వివాదంలో ట్విస్ట్

సంబంధించిన వివాదంలో భారత్ విచారణను బహిష్కరించడంతో, మధ్యవర్తిత్వ ప్రక్రియ ఆగిపోకుండా ఉండేందుకు పాకిస్థానే రెండు దేశాల ఖర్చును భరిస్తోంది. ఇప్పటివరకు ఈ ప్రక్రియ కోసం ఆరు లక్షల డాలర్లకు పైగా అంటే సుమారు రూ.5.2 కోట్లకు పైగా వెచ్చించినట్లు నివేదికలు వెల్లడించాయి. విచారణ కొనసాగుతున్న కొద్దీ ఈ భారం మరింత పెరిగే అవకాశం ఉందని చెబుతున్నాయి. సింధు జలాల ఒప్పందం ప్రకారం వివాదాలు తలెత్తితే మధ్యవర్తిత్వ వ్యయాన్ని భారత్, పాకిస్థాన్ సమానంగా భరించాలి. అయితే 2025 ఏప్రిల్‌లో జరిగిన పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్ కీలక నిర్ణయం తీసుకుంది. ఉగ్రవాదానికి పాకిస్థాన్ పూర్తిగా చెక్ పెట్టే వరకు సింధు జలాల ఒప్పంద అమలును నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. అదే సమయంలో ఈ వివాదానికి సంబంధించిన మధ్యవర్తిత్వ ప్రక్రియ నుంచి కూడా తప్పుకొంది. కిషన్‌గంగా, రాట్లే జలవిద్యుత్ ప్రాజెక్టులపై పాకిస్థాన్ పర్మినెంట్ కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్‌ను ఆశ్రయించింది. ఈ ప్రాజెక్టుల రూపకల్పన ఒప్పందానికి విరుద్ధమని ఇస్లామాబాద్ వాదిస్తోంది. కానీ ఇది సాంకేతిక అంశమని, ఇలాంటి వివాదాలను కోర్టు కాకుండా తటస్థ నిపుణుడే పరిశీలించాలని భారత్ మొదటి నుంచీ చెబుతోంది. రెండు వ్యవస్థలు ఒకేసారి నడవడం ఒప్పంద నిబంధనలకు విరుద్ధమని కూడా స్పష్టం చేసింది. అంతర్జాతీయ మధ్యవర్తిత్వ నిబంధనల ప్రకారం ఒక పక్షం హాజరు కాకపోయినా ట్రైబ్యునల్‌కు అధికార పరిధి ఉందని భావిస్తే విచారణ కొనసాగించవచ్చు. అదే కారణంతో 'పర్మినెంట్ కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్' పాకిస్థాన్ పిటిషన్‌పై విచారణ కొనసాగిస్తోంది. అయితే ఈ ట్రైబ్యునల్ చట్టబద్ధంగా ఏర్పడలేదని భారత్ చెబుతోంది. అందువల్ల ఆ కోర్టు ఇచ్చే ఎలాంటి తీర్పునూ తాము గుర్తించబోమని ఇప్పటికే స్పష్టం చేసింది. భారత్ విచారణకు హాజరు కాకపోయినా కేసును కొనసాగించాలంటే మొత్తం ఖర్చును పాకిస్థానే భరించాల్సి వస్తోంది. అందుకే తన వాటాతో పాటు భారత్ చెల్లించాల్సిన మొత్తాన్నీ ఇస్లామాబాద్ చెల్లిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే రూ.5.2 కోట్లకు పైగా ఖర్చు చేసినట్లు సమాచారం. విచారణ ఇంకా కొనసాగితే ఈ మొత్తం మరింత పెరిగే అవకాశం ఉంది. ఇప్పటికే పాకిస్థాన్ ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతోంది. అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) నుంచి 7 బిలియన్ డాలర్ల సహాయ ప్యాకేజీపై ఆధారపడుతోంది. పన్నుల పెంపు, సబ్సిడీల కోత, అప్పుల నియంత్రణ వంటి కఠిన షరతుల మధ్య ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టే ప్రయత్నం చేస్తోంది. ఇలాంటి సమయంలో మధ్యవర్తిత్వ ఖర్చు కూడా పెరగడం పాకిస్థాన్‌పై అదనపు భారంగా మారింది.

# రొయ్య మేత ధరల తగ్గింపుపై చర్యలు తీసుకోండి

ఏప్రిల్ మధ్య కాలంలో రొయ్య మేత ధరలు భారీగా పెరిగాయని ఫలితంగా ఉత్పత్తి వ్యయం 20 శాతం కంటే ఎక్కువగా పెరిగిందని ముఖ్యమంత్రి వివరించారు. ఫిష్ మీల్ టన్ను రూ.1.55 లక్షల నుంచి రూ.2.40 లకు పెరిగిందని, అలాగే చేప నూనె టన్ను రూ.2.80 లక్షల నుంచి రూ.4.40 లక్షలకు, సోయా లెసిథిన్ టన్నుకు రూ.68 వేల నుంచి రూ.1.10 లక్షలకు చేరిందన్నారు. రొయ్యల మేతకు సంబంధించి ఈ ముడిపదార్థాల భారం టన్నుకు రూ.25 వేల వరకూ పెరిగినట్టు సీఎం కేంద్రమంత్రికి వివరించారు. రొయ్యలు, ఆక్వాకల్చర్ ఉత్పత్తులకు సంబంధించి దేశీయ మార్కెట్ ను ప్రోత్సహించటం, ఎఫ్‌పీఓల ఏర్పాటు, మార్కెట్‌తో ఆక్వా రైతుల అనుసంధానం, దేశీయ మార్కెట్లలో బ్రాండింగ్, ప్రాసెసింగ్, రీటైల్ ధరల ఏకీకరణకు మద్దతు ఇవ్వటంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా డిమాండ్ హెచ్చుతగ్గుల నుంచి ఈ రంగానికి రక్షణ కల్పించాలని ముఖ్యమంత్రి కోరారు. దీని కోసం ఓ సంస్థాగత ఫ్రేమ్ వర్క్ ను రూపొందించాలని సీఎం విజ్ఞప్తి చేశారు. రూ.100 కోట్ల కార్పస్ ఫండ్ తో ఆంధ్రప్రదేశ్ ప్రాన్ ప్రోడ్యూసర్స్ కో ఆర్డినేషన్ కమిటీని ఏర్పాటు చేసేందుకు ఎన్ఎఫ్ డీబీ ద్వారా నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి కోరారు.

### లిఅమెరికా రెసిప్రోకల్ టారిఫ్ పై సంప్రదింపులు జరపండిలి

రాష్ట్రం నుంచి ఎగుమతి అయ్యే ఆక్వా ఉత్పత్తులపై అమెరికా విధిస్తున్న సుంకాలను తగ్గించేలా కేంద్రం సంప్రదింపులు జరపాలని సీఎం అభ్యర్థించారు. భారత్ నుంచి ఎగుమతి అవుతున్న రొయ్యలపై 5.77% కౌంటర్ వెయిలింగ్ డ్యూటీని అమెరికా విధించిందని అలాగే యాంటీ డంపింగ్ డ్యూటీ కూడా వేసేందుకు ఆలోచన చేస్తోందని సీఎం తెలిపారు. అమెరికా అధ్యక్షుడి రెసిప్రోకల్ టారిఫ్ కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని సీఎం అన్నారు. భారత్ నుంచి ఎగుమతి అయ్యే రొయ్యల్లో 80 శాతం ఏపీ నుంచే వెళ్తున్నాయని, రెసిప్రోకల్ టారిఫ్ విధిస్తే రాష్ట్రంలోని 30 లక్షల మంది ఆక్వా కల్చర్ రంగంపై ఆధారపడిన వారి జీవనోపాధి దెబ్బ తినే ప్రమాదం ఉందన్నారు. అమెరికాకు చేసే రొయ్య ఎగుమతులను కాపాడేందుకు సీఫుడ్‌పై ప్రస్తుతం ఉన్న 30% కస్టమ్స్ సుంకాన్ని సున్నాకు తగ్గించాలని లేదా రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని దానిని మినహాయించాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. దీంతోపాటు అంతర్జాతీయంగా వివిధ ప్రత్యామ్నాయ మార్కెట్లకు ఆక్వా ఉత్పత్తులను ఎగుమతి చేసేందుకు ఉన్న అవకాశాలను కేంద్రం గుర్తించాలని సీఎం కోరారు.

### లిపొగాకు ఉత్పత్తుల పన్ను భారం తగ్గించండిలి

వస్తు సేవల పన్ను అమల్లోకి వచ్చినప్పటి నుంచి పొగాకు ఉత్పత్తులను అత్యధిక పన్ను శ్లాబులో ఉంచటం పొగాకు రైతులపై నేరుగా ప్రభావం చూపిస్తోందని కేంద్ర ఆర్థిక మంత్రికి సీఎం వివరించారు. సిగరెట్లపై భారీగా పెరిగిన ఎక్సైజ్ సుంకం పై జీఎస్టీని లెక్కించటం భారమైనట్టు పరిశ్రమ వర్గాలు ఆందోళన చేస్తున్నాయని అన్నారు. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ లోని తయారీ దారులు కొనుగోళ్లను తగ్గించుకోవడంతో వేలం పాటల్లో పాల్గొనేవారి సంఖ్య గణనీయంగా తగ్గిందని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో, గత సీజన్‌తో పోలిస్తే ఈ ఏడాది వేలం ప్రక్రియ చాలా నెమ్మదిగా సాగుతోందని సీఎం కేంద్ర మంత్రికి వివరించారు. తయారీ దారుల కొనుగోళ్లు తగ్గించటంతో రైతు కూలీలు, వేలం కేంద్రాల కార్మికులు, రవాణాదారులు, ఎంఎస్ఎంఈ రంగాలపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని సీఎం తెలిపారు. ఈ ఏడాది 230 మిలియన్ కేజీల ఉత్పత్తికిగానూ కేవలం 34 మిలియన్ కేజీలు మాత్రమే కొనుగోళ్లు జరిగాయన్నారు. చట్టబద్ధమైన సిగరెట్లు అక్రమ పొగాకు ఉత్పత్తుల మధ్య ధరల వ్యత్యాసం పెరగడం వల్ల, అక్రమ రవాణా పన్ను ఎగవేత కార్యకలాపాలు పెరిగే ప్రమాదం ఉందని సీఎం కేంద్ర మంత్రికి వివరించారు. తక్షణం పొగాకు రైతులను ఆదుకునేలా నిర్ణయాలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు.

### లిహార్టీకల్చర్ హబ్‌కు సహకారంలి

రాయలసీమ ఇంటిగ్రేటెడ్ హార్టీకల్చర్ డెవలప్మెంట్ ప్లాన్ కు కేంద్రం నుంచి పూర్తి సహకారం అవసరమని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ కు సీఎం స్పష్టం చేశారు. కర్నూలు, అనంతపురం, కడప, చిత్తూరు, సత్యసాయి, నంద్యాల, అన్నమయ్య, తిరుపతి సహా ప్రకాశం, మార్కాపురం జిల్లాలు ఉద్యాన ఉత్పత్తిలో 55 శాతం వాటాను కలిగి ఉన్నాయని సీఎం వివరించారు. 2030 నాటికి సాగు విస్తీర్ణాన్ని 14.41 లక్షల హెక్టార్లకు పెంచటంతో పాటు ఉద్యాన ఉత్పత్తులను 435 లక్షల మెట్రిక్ టన్నులకు పెంచేలా చర్యలు చేపట్టామని తెలిపారు. 201 ఉద్యానవన క్లస్టర్ల ద్వారా రూ. 14,906 కోట్ల పెట్టుబడి ద్వారా 9 లక్షల మంది రైతులకు లబ్ది కలుగుతుందని సీఎం స్పష్టం చేశారు. ఈ ప్రాంతంలో నీటి భద్రత కోసం రూ.20,884 కోట్ల వ్యయంతో 23 సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టాల్సి ఉందని. తద్వారా 9 లక్షల ఎకరాలకు కొత్తగా సాగునీరు, 4.3 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందన్నారు. రూ. 4,562 కోట్ల వ్యయంతో 5,721 కిలోమీటర్ల గ్రామీణ రోడ్ల ఆధునీకరణ చేపట్టి వివిధ ప్రాంతాలను అనుసంధానించాల్సి ఉందని ముఖ్యమంత్రి వివరించారు. గ్రామీణ ప్రాంతాల కనెక్టివిటీ ద్వారా రైతులకు మార్కెట్ సౌకర్యంతో పాటు రవాణా ఖర్చులు తగ్గుతాయని అన్నారు. ప్రభుత్వం నుంచి రూ.40 వేల కోట్లు, ప్రైవేటు రంగం ద్వారా రూ.60 వేల కోట్ల మేర పెట్టుబడులు వస్తాయని అంచనా వేస్తున్నామని వివరించారు. ఈ పెట్టుబడితో ఏటా రూ.81 వేల కోట్ల జీవీఏ సాధించే అవకాశం ఉంటుందని .. 19.7 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు. వ్యవసాయంలో ఆధునిక పరికరాల ద్వారా దిగుబడిలో 10 శాతం వృద్ధి సాధించటంతో పాటు కోత అనంతర నష్టాలను 45 లక్షల మెట్రిక్ టన్నులకు తగ్గించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని చెప్పారు. వికసిత్ భారత్ , స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాలను చేరుకోవాలన్నదే ఈ ప్రణాళిక లక్ష్యమని సీఎం వివరించారు. ఆగస్టు 6-7 తేదీల్లో హార్టీకల్చర్ హబ్ పనులు ప్రారంభించనున్నామని ఈ కార్యక్రమానికి హాజరు కావాలని సీఎం కేంద్ర మంత్రిని ఆహ్వానించారు.

### లిఆవిష్కరణల కేంద్రంగా ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్‌లి

రాయలసీమ సమగ్ర ఉద్యానవన అభివృద్ధి ప్రణాళికలో భాగంగా ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ ను ప్రతిపాదించామని సీఎం కేంద్ర ఆర్థిక మంత్రికి వివరించారు. రిలయన్స్ సంస్థ భాగస్వామ్యంతో ఐఎస్ఏ ను ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. వ్యవసాయ ఆవిష్కరణల్లో గ్లోబల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా ఇది పనిచేస్తుందని వెల్లడించారు. వ్యవసాయ రంగంలో ఏఐ, డిజిటల్ అగ్రికల్చర్, వాతావరణ సుస్థిరత లాంటి అంశాలపై దృష్టి? సారించేలా ఈ సంస్థను ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. క్లైమేట్-స్మార్ట్ అగ్రికల్చర్, డిజిటల్ ఫార్మింగ్, పోస్ట్-హార్వెస్ట్ సిస్టమ్స్, గ్లోబల్ మార్కెట్ ఇంటెలిజెన్స్‌లో అత్యాధునిక పరిశోధనలను ప్రోత్సహించేలా ఐఎస్ఐ పనిచేస్తుందన్నారు. ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంలో ఫుడ్ ప్రాసెసింగ్, లాజిస్టిక్స్, అగ్రిటెక్ లాంటి రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించేలా ఈ సంస్థ కీలకంగా పనిచేస్తుందని సీఎం తెలిపారు. రిలయన్స్ గ్రూప్ యాంకర్ భాగస్వామిగా స్టార్టప్, ఇంక్యుబేటర్లు, యాక్సిలరేటర్లను ఏర్పాటు చేస్తుందన్నారు. జాన్ డీర్, మైక్రోసాఫ్ట్, గూగుల్, ఎన్విడియా, నెస్లే, కార్గిల్ లాంటి అంతర్జాతీయ కంపెనీల నుంచి పరిశోధనా సహకారాన్ని కూడా తీసుకోనున్నట్టు సీఎం తెలిపారు. ఎంబీఏ అగ్రికల్చర్ లీడర్‌షిప్, డిజిటల్ అగ్రికల్చర్ లో మాస్టర్స్, ఎగ్జిక్యూటివ్ ఎంబీఏ లాంటి ప్రపంచ స్థాయి కోర్సులను అందించేలా దీనిని ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. ఆగస్టు 3 తేదీన రిలయన్స్ గ్రూప్ తో ఐఎస్ఏ ఏర్పాటుపై ఎంఓయూ కుదుర్చుకోనున్నామని.. సంస్థ ఏర్పాటుకు అవసరైన భూమిని కూడా గుర్తించినట్టు సీఎం తెలిపారు. విద్యా బోధనతో పాటు ఏపీ అగ్రికల్చరల్ ట్రాన్సఫర్మేషన్ కు ఓ మేధోమథన కేంద్రంగా ఆవిష్కరణలకు ఇంజిన్ గా ఐఎస్ఏ పనిచేస్తుందని సీఎం తెలిపారు. ఈ ప్రతిష్టాత్మక సంస్థ ఏర్పాటులో తోడ్పాటు అందించాలని ముఖ్యమంత్రి కేంద్రాన్ని కోరారు.



# ఓటర్ల జాబితా సవరణ:
## తెలంగాణలో 60 శాతం డిజిటలైజేషన్ పూర్తి

తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో ఇప్పటివరకు 60 శాతం డిజిటలైజేషన్ పూర్తయిందని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సుదర్శన్ రెడ్డి వెల్లడించారు. ఈ ప్రక్రియ గ్రామీణ ప్రాంతాల్లో 80 శాతం పూర్తి కాగా, పట్టణ ప్రాంతాల్లో 45 శాతం మేర పురోగతి సాధించిందని ఆయన తెలిపారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని సుల్తాన్‌పూర్, ఐలాపూర్, పటాన్‌చెరు ప్రాంతాల్లో బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) నిర్వహిస్తున్న ప్రత్యేక సవరణ క్యాంపులను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌తో కలిసి ఆయన శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా సవరణ ప్రక్రియ జరుగుతున్న తీరును బీఎల్ఓలను అడిగి తెలుసుకున్నారు. శిబిరాల వద్ద ఉన్న వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కమిషనర్ మాట్లాడారు. వారికి పార్టీలు తరఫున గుర్తింపు కార్డులు జారీ అయ్యాయా అన్న అంశంపై ఆరా తీశారు. రాజకీయ పార్టీల ఏజెంట్లు, బీఎల్ఓల సమన్వయంతో ఈ ప్రక్రియ కొనసాగుతోందని పేర్కొన్నారు. పొడిగించిన గడువును దృష్టిలో ఉంచుకుని సవరణ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఎన్యూమరేషన్ ఫారాలు అందుబాటులో లేని పక్షంలో, వాటిని వెంటనే సూపర్ వైజర్ల నుంచి సేకరించాలని ఆయన ఆదేశించారు.

### బీఆర్ఎస్ 'యువ సంగ్రామ సభ'కు షరతులతో హైకోర్టు గ్రీన్ సిగ్నల్

ఎన్నికల సమయంలో యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఈ సభను నిర్వహిస్తోంది. ముఖ్యంగా ప్రియాంక గాంధీ ప్రకటించిన 'యూత్ డిక్లరేషన్' అమలు, నిరుద్యోగ సమస్య, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో జాప్యం వంటి అంశాలను ఈ సభ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని పార్టీ లక్ష్యంగా పెట్టుకుంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ సభలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించనున్నారు. కోర్టులో విచారణ సందర్భంగా, ఇంటెలిజెన్స్ నివేదికల ప్రకారం శాంతిభద్రతల సమస్యలు తలెత్తవచ్చని, పార్కింగ్ సౌకర్యం కూడా సరిగా లేదని ప్రభుత్వ న్యాయవాది కోర్టుకు తెలిపారు. దీనిపై స్పందించిన న్యాయస్థానం, 17 రోజుల క్రితమే దరఖాస్తు చేసుకున్నా ఎందుకు నిర్ణయం తీసుకోలేదని అధికారులను ప్రశ్నించింది. చివరికు, రోడ్లను దిగ్బంధించడం లేదా రెచ్చగొట్టే చర్యలకు పాల్పడకుండా సభను శాంతియుతంగా నిర్వహించాలని బీఆర్ఎస్‌కు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

### వైసీపీ ప్రభుత్వం చేసిందే ఇప్పుడు కూటమి ప్రభుత్వం చేస్తోంది

షర్మిల తీవ్ర విమర్శలు గుప్పించారు. "తల్లికి వందనానికి పంగనామం-బిడ్డలకు ఎగనామం" ఇదే కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ హామీ అంటూ ఆమె విమర్శించారు. అంతేకాదు గత ముఖ్యమంత్రి జగన్‌కి వారసుడు నేటి సీఎం చంద్రబాబు అంటూ ఆమె ఎద్దేవా చేశారు. గత వైసీపీ మోసాలను తు.చ తప్పకుండా పాటించడం కూటమి ప్రభుత్వ విధానమైందని మండిపడ్డారు. అమ్మఒడి పేరుతో ఒక్క బిడ్డకే ఇచ్చి వైసీపీ ప్రభుత్వం తల్లులను పచ్చిమోసం చేసిందని వ్యాఖ్యానించారు. "నీకు 15, నీకు 15, ఎంతమంది ఉంటే అన్ని 15 వేలు అని చెప్పిన చంద్రబాబు... ఇప్పుడు చంద్రబాబు తల్లులను నయవంచన చేస్తున్నారని షర్మిల ఆరోపించారు. కోతల రాయుడు కోతలంటూ జగన్ ను ఎద్దేవా చేసిన చంద్రబాబే మళ్లీ కోతలకు బ్రాండ్ అంబాసిడర్ అయ్యారని విమర్శించారు. తల్లికి వందనంపై నిజంగా చంద్రబాబుకు చిత్తశుద్ధి ఉంటే 87 లక్షల మంది బిడ్డలకి ఇవ్వాల్నారు. కోతలు పెట్టకుండా ప్రతి బిడ్డకు 15 వేలు జమ చేయాలన్నారు. కొర్రీలు పెట్టకుండా మిగతా 20 లక్షల మంది బిడ్డలకు పథకాన్ని అందజేయాలని డిమాండ్ చేశారు. గత వైసీపీ పాలనలో అమ్మఒడి పథకం కింద ఒక్కబిడ్డకే ఇచ్చి తల్లులను మోసం చేశారని... ఇప్పుడు కూటమి ప్రభుత్వం కూడా అదే మార్గం అనుసరిస్తోందని షర్మిల ఆరోపించారు. తల్లికి వందనం పథకం కేవలం ఎన్నికల ముందు ఇచ్చిన హామీగా మిగిలిపోయిందని విమర్శించారు.

# 70 ఏళ్ల చరిత్రలో గోదావరికి
## ఇంత తక్కువ ఇన్‌ఫ్లో ఇదే తొలిసారి



ఈ సందర్భంగా లాకుల నీటిమట్టాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కొత్తపేట నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావుతో కలిసి నల్ల లాకులను తనిఖీ చేశారు. 70 ఏళ్ల చరిత్రలో జులై నెలలో గోదావరి నదికి ఇంత తక్కువ ఇన్‌ఫ్లో రావడం ఇదే మొదటిసారని ఈ సందర్భంగా మంత్రి నిమ్మల పేర్కొన్నారు. 70 శాతం కాలువలు, 30 శాతం వర్షాలపై ఆధారపడి డిజైన్ చేసిన డెల్టాలో ప్రస్తుత పరిస్థితుల వల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయని, ముఖ్యంగా కాకినాడ రూరల్, అమలాపురం, ముమ్మిడివరం శివారు ప్రాంతాల్లో ఉన్న నీటి ఎద్దడిని అధిగమించేందుకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. మంత్రి నిమ్మల రామానాయుడు ఈ పర్యటన ద్వారా స్థానిక రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడి అన్ని చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో స్థానిక ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు.

## కీసర ORRపై తెల్లవారుజామున.ఘోర రోడ్డు ప్రమాదం

### గుర్తుతెలియని వాహనం ఢీకొని ఇద్దరు మృతి.. ఒకరికి తీవ్ర గాయాలు







కీసర, జూలై 17 (పల్లె వెలుగు): మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కీసర పోలీస్ స్టేషన్ పరిధిలోని ఔటర్ రింగ్ రోడ్ (ూ==)పై శుక్రవారం తెల్లవారుజామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా, మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉదయం సుమారు 2:55 గంటల సమయంలో ూ== 78ం600 ఎడమ వైపు మార్గంలో ూ 35 ు 6450 నంబర్ గల లైట్ మోటార్ వెహికల్ ప్రయాణిస్తుండగా, వెనుక నుంచి వచ్చిన గుర్తుతెలియని వాహనం బలంగా ఢీకొట్టింది. డ్రైవర్ నిద్రమత్తు లేదా నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమై ఉండవచ్చని ప్రాథమికంగా భావిస్తున్నారు. ఈ ప్రమాదంలో వాహనంలో ప్రయాణిస్తున్న రషీద్ (40), రాములు (60) తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందారు. మరో వ్యక్తి తీవ్రంగా గాయపడగా, చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించారు. వాహనాన్ని నడుపుతున్న వెంకట రాములు (45), బాపనపేటకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. సమాచారం అందుకున్న ూ== పెట్రోలింగ్ సిబ్బంది, హైడ్రా, ఘట్‌కేసర్ అంబులెన్స్, రికవరీ బృందాలు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. అనంతరం ప్రమాదానికి గురైన వాహనాన్ని తొలగించి ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు. ఈ ఘటనపై కీసర పోలీసులు, జవహర్‌నగర్ ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి కారణమైన గుర్తుతెలియని వాహనం కోసం గాలింపు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## జ్యూస్‌లో పురుగులు.. కీసరలో కలకలం

### ఆహార భద్రతపై ప్రశ్నలు.. అధికారుల తనిఖీలు చేపట్టాలని వినియోగదారుల డిమాండ్

కీసర, జూలై 17. (పల్లె వెలుగు): కీసరలోని రాఘవేంద్ర హోటల్‌లో విక్రయించిన జ్యూస్‌లో పురుగు కనిపించిందని వినియోగదారుడు ఆరోపించడంతో స్థానికంగా కలకలం రేగింది.






జ్యూస్ తాగుతున్న సమయంలో పురుగు కనిపించడంతో వినియోగదారుడు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న స్థానికులు హోటల్‌లో ఆహార నాణ్యత, పరిశుభ్రత ప్రమాణాలపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఫుడ్ సేఫ్టీ అధికారులు వెంటనే తనిఖీలు నిర్వహించి, వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఆహార పదార్థాలు తయారు చేస్తున్నట్లు తేలితే హోటల్‌పై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు అవసరమైతే సీజ్ చేయాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజల ఆరోగ్యంతో రాజీ పడకుండా సంబంధిత శాఖలు తక్షణమే స్పందించాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు...

## దొంగతనం కేసులో ముద్దాయి అరెస్ట్..

### మూడు లక్షల 24 వేల రూపాయలు రికవరీ చేసిన పోలీసులు..



పాణ్యం జులై 17 పల్లె వెలుగు : మండలంలోని కొండ జూటూరు గ్రామంలో ఇంటి తాళాలు పగలగొట్టి డబ్బులు కాజేసిన ముద్దాయిని పోలీసులు అరెస్టు చేసి,మూడు లక్షల 24 వేల రూపాయలు,ఒక సెల్ ఫోన్ రికవరీ చేయడం జరిగిందని పాణ్యం సర్కిల్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు.సీఐ మాట్లాడుతూ ఈనెల 12వ తేదీన కొండజూటూరు గ్రామానికి చెందిన వన్నం విజయలక్ష్మి ఇంటిలో ఎవరు లేని సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి తాళం పగలగొట్టి బీరువాలో ఉన్న డబ్బును దొంగలించారని వచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశామన్నారు.పోలీసులు సీసీ ఫుటేజ్ సాంకేతిక ఆధారాలు సేకరించిన తర్వాత అదే గ్రామానికి చెందిన మంజలి వెంకటరమణను అరెస్టు చేసి విచారించగా అతని వద్దనుండి రూ.3,24000 నగదుతో పాటు ఒక సెల్ ఫోన్ స్వాధీనం చేసుకుని, న్యాయస్థానంలో హాజరు పరచగా రిమాండ్ కు పంపడం జరిగిందన్నారు.త్వరితగతిన కేసును చేదించినందుకు పాణ్యం సర్కిల్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి,ఎస్సై నరేంద్ర కుమార్ రెడ్డి ని ఎస్పీ సునీల్ షోరాన్,ఏఎస్పి సుస్మిత ప్రత్యేకంగా అభినందించారు.ఇంటి తాళాలను ఇంటి బయట గూళ్లలో, బట్టల కింద,బాత్ రూమ్ గూళ్ళలో ఇతరులకు సులభంగా కనిపించే ప్రదేశాల్లో ఉంచకుండా ప్రజలు జాగ్రత్తలు వహించాలని పోలీస్ వారు విజ్ఞప్తి చేశారు.

## ఇంటర్మీడియట్ బోర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్ పర్మిషన్ నోచుకోని ఆకాంక్ష జూనియర్ కాలేజ్ పై చర్యలు తీసుకోవాలని నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ నాయకులు డిమాండ్ .



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల పట్టణంలోని ఆకాంక్ష జూనియర్ కళాశాల బి ఐ ఈ ఏ పి నిబంధ నలకు విరుద్ధంగా12వేళ రూపాయలు నుండి 20 వేళ రూపాయలు ఉండాల్సిన ఫీజుల నియంత్రణ చేయాలన్నారు. ఐఐటి నీట్ ల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర నుంచి లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్న వైనం ఎటువంటి లైబ్రరీ సదుపాయాలు లేకుండా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఉన్నటువంటి ఆకాంక్ష జూనియర్ కళాశాలనుఇంతవరకు , ఎటువంటిషిఫ్టింగ్ పర్మిషన్స్ లేదన్నారు. మూడు సంవత్సరాలనుండి అయొక్క కాలేజీ ని ఎలా నడుపుతున్నారో నంద్యాల ఇంటర్మీడియట్ విద్యశాఖ అధికారి చోద్యం చూస్తున్నారు. ర్యాంకుల పేరుతో బడుగు బలహీన వర్గాల విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గరనుంచి లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్నటువంటి నంద్యాలలో పట్టణంలోపద్మావతి నగర్ లో ఉన్నటువంటి ఆకాంక్ష జూనియర్ కళాశాలపై తక్షణమే నంద్యాల జిల్లా డిస్టిక్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ బోర్డు ఆఫీసర్ చర్యలు తీసుకోవాలనిలేని పక్షంలో తీవ్రమైన ఆందోళన చేపడతామని నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ నంద్యాల జిల్లా అధ్యక్షులుడ నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర సోషల్ మీడియా స్టేట్ కో ఆర్డినేటర్ నాగ సారి సుంకన్న డిమాండ్ చేస్తున్నారు.

## నందమూరి నగర్ స్మశాన సమస్యను పరిష్కరించండి. డివైఎఫ్ఐ.





పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల పట్టణంలోని స్థానిక నందమూరి నగర్ లోని దళితుల సమస్యల పైన సర్వే చేయడం జరిగింది. ఆ సర్వేలో అనేక సమస్యలు దళితులు మరియు పేద ప్రజలు తెలియజేశారు. ముఖ్యంగా దళితులు అక్కడ వారికి స్మశాన వాటిక ఎక్కడుందో తెలియదు కొందరికి. ఉన్న స్మశాన వాటిక 2004లో హిందూ ముస్లిం క్రిస్టియన్లకు మూడున్నర ఎకరాలు వారికి కేటాయించడం జరిగింది. కానీ ఇప్పటికీ స్మశాన వాటిక ఎటువంటి సౌకర్యాలు లేకపోవడం చాలా దుర్మార్గం అదే విధంగానే చాలాసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఇదిగో చేస్తున్న అంటున్నారు. తప్ప ఏమాత్రం పట్టించుకోవడం లేదు. స్మశానం వాటిక లోపలికి వెళ్లడానికి కూడా కనీసం దారి కూడా లేనటువంటి పరిస్థితి పైపులు వేస్తామని చెప్పి పెద్ద ఎత్తున గుంతలు తొవ్వేరే కానీ ఇంతవరకు పైపులు వేసిన పరిస్థితి కూడా లేదు. అదే విధంగానే ఒక వ్యక్తి చనిపోతే తీసుకొని అవతలికి వెళ్లాలన్నా కూడా దారి లేనటువంటి పరిస్థితి అయితే 2004లో సాంక్షన్ చేసినటువంటి స్మశాన వాటికకు ఇప్పటిదాకా ఎందుకు సౌకర్యాలు కల్పించలేదు కేటాయించిన నిధులు ఎక్కడికి వెళ్లాయి అంటూ ప్రశ్నించిన నాయకులు అదేవిధంగానే దళితవాడలలో కాలవల సమస్యలు మరియు రోడ్డు సమస్యలు వీధిలైట్ల సమస్యలు కూడా విపరీతంగా ఉన్నాయి. వాటిని ఎందుకు అధికారులు పట్టించుకోవడం లేదని డివైఎఫ్ఐ గా అధికారుల ప్రశ్నిస్తున్నామని వారు అన్నారు. తక్షణమే దళిత పేదవాడలో ఉన్న సమస్యలను పరిష్కరించకుంటే నందమూరి నగర్ లో ఉన్న ప్రజలను మరియు దళితులను కలుపుకొని ఆందోళనలు చేపడతామని చేపడతామని డివైఎఫ్ఐ నంద్యాల పట్టణ కార్యదర్శి ఎస్. శివ మరియు పాస్టర్ అసోసియేషన్ సెక్రెటరీ సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు సాయి, ఫయాజ్, ఇర్ఫాన్, రమేష్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## బీమాతో కుటుంబాలకు ఆర్థిక భద్రత

**☛ప్రతి ఉద్యోగి కుటుంబానికి బీమా పథకాలపై అవగాహన ఉండాలి**

**☛కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**

పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ : బీమా పథకాల ద్వారా కుటుంబాలకు ఆర్థిక భద్రత కలుగుతుందని, ప్రతి ఉద్యోగి అందుబాటులో ఉన్న బీమా, సంక్షేమ పథకాలపై అవగాహన పెంపొందించుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు సూచించారు. నగరపాలక సంస్థలో రెగ్యులర్ ఉద్యోగి (పిహెచ్ వర్కర్) గా పనిచేస్తూ ఇటీవల మరణించిన బైరపోగు దేవరాజు ఎస్‌బీఐ శాలరీ ఖాతాకు అనుబంధంగా ఉన్న బీమా పథకం ద్వారా మంజూరైన రూ.10 లక్షల బీమా చెక్కును శు క్రవారం కమిషనర్ మృతుడి కుమారుడికి అందజేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. బీమా పథకాలు ఉద్యోగుల



కుటుంబాలకు క్లిష్ట సమయంలో ఆర్థిక భరోసాగా నిలుస్తాయని పేర్కొన్నారు. ప్రతి ఉద్యోగి తనకు లభించే బీమా, సంక్షేమ పథకాల వివరాలను తెలుసుకొని వాటి ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు నగరపాలక సంస్థ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.కర్నూలు నగరపాలక సంస్థలో రెగ్యులర్ ఉద్యోగి విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.1 కోటి, సహజ మరణం సంభవిస్తే రూ.10 లక్షల బీమా ప్రయోజనం అందించే ఎస్‌బీఐ బీమా పథకాలు అమలులో ఉండటం అభినందనీయమని కమిషనర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అకౌంట్స్ ఆఫీసర్ రఘునందన్, ఎస్‌బీఐ బ్యాంకు రీజినల్ మేనేజర్ సురేష్ బాబు, రీజినల్ కార్యాలయ సిబ్బంది గుప్తా, పుల్లమ్మ, కేఎంసీ బ్రాంచ్ మేనేజర్ సూర్య, ఉద్యోగుల సంఘ నాయకులు జియా, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## బాలికలకు పుస్తకాల పంపిణీ.




**నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో**

**కశెట్టి చంద్రశేఖర్ సౌజన్యంతో.**

**ఇరవై అయిదు వేల రూపాయల విలువైన పుస్తకాల పంపిణీ.**




పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లియో క్లబ్ సభ్యురాలు కశెట్టి తన్మయి తన జన్మదినోత్సవ సందర్భంగా మహానంది రోడ్డులో ఉన్న ఎయిమ్ ఫర్ సేవ బాలికల చాత్రాలయంలో,ఇరవై అయిదు వేల రూపాయల ఖరీదైన పుస్తకాలను పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు సందీప్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ రవి కృష్ణ,జిల్లా బీజేపీ అధ్యక్షుడు అభిరుచి మధు పాల్గొని ప్రసంగించారు.

ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ తన్మయి గత కొన్ని సంవత్సరాలుగా తన పుట్టిన రోజు సందర్భంగా బాలికలకు అవసరమైన పుస్తకాలను ఇవ్వడం ప్రశంసనీయమన్నారు.పుట్టిన రోజు సందర్భంగా యువత వేడుకల కోసం అధిక ధనం వ్యయం చేయడం కన్నా ఆ రోజున అవసరమున్న చోట సేవా కార్యక్రమాలు చేయాలని కోరారు.

అభిరుచి మధు మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు చేయడం ద్వారా మనకు ఎంతో తృప్తిని, ఆనందాన్ని ఇస్తుందని అన్నారు. నంద్యాల లయన్స్ క్లబ్ సేవలు ప్రశంసనీయమన్నారు. కశెట్టి చంద్రశేఖర్ తన కుమార్తె తన్మయి పుట్టిన రోజు సందర్భంగా ప్రతి ఏటా ఈ సేవా కార్య క్రమం నిర్వహించడం అభినందనీయమని అన్నారు.

ఈ సందర్భంగా బాలికల సాంస్కృతిక ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో దాత కశెట్టి చంద్రశేఖర్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు సందీప్, కార్యదర్శి మేడా చంద్రశేఖర్, కోశాధికారి సురేష్, రీజనల్ చైర్మన్ నిజాముద్దీన్, జోనల్ చైర్మన్ సోమేశుల నాగరాజు,సీనియర్ సభ్యులు చంద్ర మోహన్, పోసిన సుబ్బా రావు,యూసఫ్,డాక్టర్ కార్తికేయ,జగన్, ఛాత్రాలయ నిర్వహకులు మోక్షేశ్వరుడు, చాత్రాలయంలో ఉన్న బాలికలు పాల్గొన్నారు.

# బాల్య వివాహాన్ని అడ్డుకుని మై నర్ బాలిక భవిష్యత్తును కాపా డిన ఆదోని శక్తీ టీం పోలీస్ కాని స్టేబుల్స్ కు ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించిన.

☛కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్.

☛పిల్లల హక్కుల పరిరక్షణ, బాల్య వివాహాల నివారణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత ... కర్నూలు ఎస్పీ.

పల్లెవెలుగు కర్నూలు క్రైమ్. బాల్య వివాహాన్ని అడ్డుకుని ఓ మైనర్ బాలిక భవిష్యత్తును కా పాడడంలో కృషి చేసిన ఆదోని కి చెందిన శక్తి బృందం పోలీసు కా నిస్టేబుల్స్ కె.రా జేశ్వరి, ఎస్. వీ రాంజనేయుల ను జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం క ర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ వారు ప్రశంసా పత్రాలను అంద జేసి అభినం దించారు. జరిగిన విషయశీ.... ఇటీవల ఆదోని మండలం ఇస్వి గ్రామా నికి చెందిన 8వ తరగతి చదువుతున్న మైనర్ బాలికకు బాల్య వివాహం జరి పేందుకు కుటుంబ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం అంద డంతో, ఆదోని కి చెందిన శక్తి బృందం పోలీసు కానిస్టేబుల్స్ కె. రాజేశ్వరి, ఎస్.వీరాం జనే యులు వెంటనే స్పందించి ఐసీ డీఎస్, రెవెన్యూ, ఆరోగ్య శాఖ, గ్రామ సచివాలయ అధికా రులతో సమన్వ యం చేసి సంఘటనా స్థలానికి చేరు కున్నారు. అనంతరం బాలిక కుటుంబ సభ్యులకు కౌన్సెలింగ్ నిర్వ హించారు. బాల్య వివాహం చట్టరీత్యా నేరమని, దీనివల్ల బాలిక విద్య, ఆరోగ్యం, భవిష్య త్తుపై తీవ్ర ప్రతికూల ప్రభావాలు ఉంటా యని వివరించారు. ఈ సందర్భంగా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ పిల్లల హక్కుల పరిరక్షణ, బాల్య వివా హాల నివారణ ప్రతి ఒక్కరి సా మాజిక బాధ్యత అని పేర్కొ న్నారు. పోలీసులు అవగాహన చేయడంతో కుటుంబ సభ్యులు బాల్య వివాహాన్ని విరమిం చుకో వడంతో ఒక మైనర్ బాలిక భవి ష్యత్తును కాపాడడం జరిగింద న్నారు.







ఇటువంటి ఘటనలపై పోలీసు సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, ప్రజలు కూడా ఎక్కడైనా బాల్య వివాహా లకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే స్థానిక పోలీసు లకు లేదా డ యల్ 112 కు గాని లేదా చైల్డ్ లైన్ 1098 కు గాని, సంబంధిత అధికా రులకు తెలి యజేయాలని విజ్ఞప్తి చేశారు.పిల్లల సంక్షేమం కోసం అంకిత భావంతో పనిచేసి బాల్య వివా హాన్ని అడ్డుకోవడంలో కీలక పాత్ర పోషించిన ఆదోని కి చెంది న శక్తి బృందం పోలీసు కానిస్టే బుల్స్ కె. రాజేశ్వరి, ఎస్. వీరాం జనేయుల ను, సహాకరించిన ఇతర శాఖల సిబ్బంది సేవలను కర్నూలు ఎస్పీ గారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్ర మంలో మహిళా పియస్ సిఐ మస్తాన్ వలి పాల్గొన్నారు

# రైతు దగా' కూటమి ప్రభుత్వం!

☛పంట బీమా ప్రీమియాన్ని ప్రభుత్వమే చెల్లించాలి

☛ప్రభుత్వాల తీరు మారకపోతే రైతు కాడి కింద పడేయడం ఖాయం

☛వైఎస్సార్సీపీ రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి మెట్టు వెంకటేశ్వర రెడ్డి డిమాండ్

పల్లె వెలుగు -ప్యాపిలి రాష్ట్రంలో అధికారంలో ఉన్న చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం 'రైతు దగా' ప్రభుత్వంగా వ్యవహరిస్తోందని వైఎస్సార్సీపీ రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి మెట్టు వెంకటేశ్వర రెడ్డి తీవ్రంగా విమర్శించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో రైతులపై పైసా కూడా భారం పడకుండా పంట బీమా ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వమే భరించిందని ఆయన గుర్తు చేశారు. కానీ, ప్రస్తుత కూటమి ప్రభుత్వం రైతుల నుంచి బలవంతంగా పంట బీమా ప్రీమియం వసూలు చేయడమేంటని ఆగ్రహం వ్యక్తం చేశారు.

?తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో అన్నదాత

?ఇప్పటికే రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు నెలకొని రైతాంగం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోందని పేర్కొన్నారు.

విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల ధరలు విపరీతంగా పెరిగి పెట్టుబడి ఖర్చులు భారమయ్యాయి.

? వర్షాలు కురవక చేతికొచ్చే పంటలు కళ్ల ముందే ఎండిపోతున్నాయి. ఖరీఫ్‌లో వర్షాభావం వల్ల మొలకలు దెబ్బతిని, రైతులు మళ్లీ విత్తనాలు వేయాల్సిన దారుణమైన పరిస్థితి ఏర్పడింది.

?ఇలాంటి సంక్షోభ సమయంలో రైతుల వద్ద చిల్లిగవ్వ కూడా లేని పరిస్థితుల్లో, పంట బీమా ప్రీమియం పేరుతో డబ్బులు వసూలు చేయడం వారిపై మరింత భారం మోపడమేనని దుయ్యబట్టారు.

?"రైతుల సంక్షేమమే మా ప్రాధాన్యత అని చెప్పుకోవడం కాదు... చేతల్లో చూపించాలి. నిజంగా చిత్తశుద్ధి ఉంటే పంట బీమా ప్రీమియాన్ని పూర్తిగా ప్రభుత్వమే భరించాలి. ?ప్రభుత్వాలకు ఇది తగదు! ?సాగునీటి సమస్యలు, గిట్టుబాటు ధరలపై అనిశ్చితి, పెరుగుతున్న పెట్టుబడి ఖర్చులు రైతును సంక్షోభంలోకి నెట్టేశాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులను ఇబ్బంది పెట్టడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తగదని హితవు పలికారు.



ప్రభుత్వాల తీరు ఇలాగే ఉంటే రైతులు సాగును వదిలేసి, కాడి కింద పడేయాల్సిన పరిస్థితులు దాపురిస్తాయన్నారు. అన్నదాత గనుక కాడి కింద పడేస్తే దేశ ప్రజలకు ఆహార భద్రత కరువవుతుందని హెచ్చరించారు.

?పంట బీమా ప్రీమియాన్ని పూర్తిగా ప్రభుత్వమే భరించాలి. ?వర్షాభావ ప్రాంతాలను వెంటనే గుర్తించి, కరువు ప్రాంతాలుగా ప్రకటించాలి.

?కరువు ప్రభావిత ప్రాంతాల్లో వెంటనే ప్రత్యేక సహాయ చర్యలు చేపట్టాలి.

?రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ తక్షణమే విడుదల చేయాలి. ?పంట నష్టాలను క్షేత్రస్థాయిలో అంచనా వేసి, బాధితులకు తగిన పరిహారం చెల్లించాలన్నారు.

# శ్రీ గోడల ఆంజనేయ స్వామి నగర్ లో
# చిమ్మచీకట్లు: రాత్రి 6:30 దాటితే గుండె దడదడ!

**అధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్ట.. విషసర్పాల భయం, దొంగతనాల ఇలాకాగా మారిన కాలనీ!**

**"మా నెంబర్లు ఎవరిచ్చారు?" అంటూ కసురుకుంటున్న లైన్‌మెన్లు.. విద్యుత్ శాఖాధికారుల తీరుపై కాలనీవాసుల తీవ్ర ఆగ్రహం!**








పల్లె వెలుగు కర్నూలు బ్యూరో శ్రీ గోడల ఆంజనేయ స్వామి నగర్ కాలనీ నివాసితులు తీవ్ర నరకయాతన అనుభవిస్తున్నారు. వీధి దీపాలు వెలగకపోవడంతో కాలనీ మొత్తం అంధకారంలో మునిగిపోయింది. సాయంత్రం 6:30 గంటలు దాటిందంటే చాలు, ఇళ్ల నుంచి బయటకు రావడానికి కాలనీవాసులు జంకుతున్నారు. చిన్న పిల్లలు, వృద్ధులు అడుగు బయటకు పెట్టాలంటే భయంతో వణికిపోతున్నారు.

వైర్లు టచ్ అయి మొరాయిస్తున్న దీపాలు.. పెరిగిన దొంగతనాలు:

ప్రస్తుతం వర్షాకాలం, ఈదురు గాలుల సీజన్ కావడంతో విద్యుత్ వైర్లు ఒకదానికొకటి తాకి షార్ట్ సర్క్యూట్ జరిగి వీధి దీపాలు పూర్తిగా స్తంభించిపోయాయి. చీకటిని ఆసరాగా చేసుకుని కాలనీలో దొంగతనాలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయని స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉదయం పనులకు వెళ్లి సాయంత్రం ఒంటరిగా ఇళ్లకు వచ్చే మహిళలు, విద్యార్థినులు భయంతో అల్లాడిపోతున్నారు.

ప్రాణాలు గుప్పిట్లో నివాసితులు:

చీకటి కారణంగా పొదల్లో నుంచి విషసర్పాలు, తేళ్లు ఇళ్లలోకి, రోడ్లపైకి వస్తున్నాయని, వాటి కాటుకు గురవుతామేమోనని నివాసితులు ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని బతుకుతున్నారు. కరెంట్ ఆఫీసు చుట్టూ తిరిగి అలసిపోయామని, ఎన్నిసార్లు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినా స్థానిక విద్యుత్ సిబ్బంది కానీ, అధికారులు కానీ కనీసం స్పందించిన పాపాన పోలేదని కాలనీవాసులు మండిపడుతున్నారు.

లైన్‌మెన్ల నిర్లక్ష్యం.. బాధ్యతారహిత సమాధానాలు:

కాలనీలో సమస్య వచ్చి లైన్‌మెన్లకు ఫోన్ చేస్తే వారు కనీసం మర్యాద లేకుండా ప్రవర్తిస్తున్నారని స్థానికులు వాపోతున్నారు. "మా నెంబర్లు మీకు ఎవరిచ్చారు? మాకెందుకు ఫోన్ చేస్తున్నారు? ఆఫీసులో కంప్లైంట్ నెంబర్ ఉంటది, అక్కడ ఇచ్చి వెళ్ళండి" అంటూ విసిగించుకుంటున్నారు. నిజానికి కంప్లైంట్ నెంబర్ అనేది ఫీల్డ్‌లో ఉండే లైన్‌మెన్ దగ్గర ఉండాలి కానీ, దాన్ని ఆఫీసుకే పరిమితం చేసి ప్రజలను తిప్పలు పెడుతున్నారు. ఒకవేళ ఫోన్ ఎత్తినా... "సరేలే.. వస్తాం, చేస్తాం, చూస్తాం, చేద్దాంలే.." అంటూ నిర్లక్ష్యంగా, కాలయాపన చేస్తూ మాట్లాడుతున్నారని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

?? కాలనీవాసుల ప్రధాన డిమాండ్లు:

తక్షణ స్పందన: ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి వీధి దీపాలను పునరుద్ధరించాలి.

శాశ్వత పరిష్కారం: వర్షాకాలంలో వైర్లు టచ్ కాకుండా శాశ్వత సాంకేతిక పరిష్కారం చూపాలి, తద్వారా ఈ సమస్య మళ్లీ పునరావృతం కాకుండా చూడాలి.

కఠిన చర్యలు: విధుల్లో నిర్లక్ష్యం వహిస్తూ, ప్రజలతో బాధ్యతారహితంగా మాట్లాడుతున్న సదరు లైన్‌మెన్లు, సిబ్బందిపై ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకోవాలి.

రక్షణ కల్పించాలి: రాత్రి వేళల్లో పోలీస్ పెట్రోలింగ్ పెంచి దొంగతనాలకు అడ్డుకట్ట వేయాలి.

## గాజులపల్లెలో భారీ వర్షం..రైతుల ముఖాల్లో ఆనందం

మహానంది, పల్లె వెలుగు మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో శుక్రవారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. ఆకాశం మేఘావృతమై వాతావరణం ఒక్కసారిగా





మారిపోయింది. ఈ వర్షం ఎండిపోతున్న కంది, మినిము, అరటి పంటలకు ఎంతో మేలు చేస్తుందని రైతులు సంతోషం వ్యక్తం చేశారు.గత నెలరోజులుగా వర్షాలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతుండగా, ఈ వర్షంతో వారి ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది. ఈ వాన పంటలకు ప్రాణం పోస్తుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.పొలాలలో పనులు చేసేందుకు మంచి తరుణమని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# విద్యుత్ ఘాతంతో రైతు మృతి



మహానంది, పల్లె వెలుగు వ్యవసాయ పొలానికి నీరు పెడుతుండగా ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై మహానంది మండలంలోని మసీదుపురం గ్రామానికి చెందిన రైతు డమాల నాగన్న (65) మృతి చెందారు. మాజీ సర్పంచ్ నరాల జయచంద్ర రెడ్డి,గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం ఉదయం నాగన్న సిరివెళ్ల మండల పరిధిలోని చెన్నూరు పొలిమేరలో తన వ్యవసాయ పొలంలో మినుము పంటకు నీరు పెట్టేందుకు వెళ్లాడు. ఈ క్రమంలో పొలంలోని బోరు మోటారుకు విద్యుత్ సప్లై రావడంతో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్కు గురై అక్కడికక్కడే మృతి చెందాడన్నారు.ఆయన ఆకస్మిక మృతితో కుటుంబ సభ్యులు, గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ ఘటనపై సిరివెళ్ల పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

# ట్రాక్టర్ బోల్తా.. పలువురికి గాయాలు

మహానంది, పల్లె వెలుగు మహానంది మండల పరిధిలోని నల్లమల ఘాట్ రోడ్డు చెలమ




రైల్వే స్టేషన్ సమీపంలో టాక్టర్ బోల్తా పడిన ఘటనలో ఏడు మందికి గాయాలయ్యాయి. శుక్రవారం మహానంది పోలీసుల వివరాల మేరకు.. రైల్వే లైన్ డబ్లింగ్ పనుల నిమిత్తం టాక్టర్ ట్రాలీలో సిమెంటు బస్తాలు తీసుకొని వెళు తున్నారన్నారు. ఆ సమయంలో



కొండ ప్రాంతం కావడంతో డ్రైవర్ ట్రాక్టర్ ని అదుపు చేయలేక బోల్తా పడిందన్నారు. ఈ ప్రమాదంలో సిరివెళ్ల మండలం చెన్నూరు చెందిన కూలీలు సంజీవ రాయుడు, సుధాకర్, ఆంజనేయులు, మోహన్, నాగాచరణ్, నాగ పుల్లయ్య, నడిపెన్న గాయాలయ్యాయి అన్నారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం 108 వాహనంలో నంద్యాల ఆసుపత్రికి తరలించారు.ఈ ఘటనపై విచారణ చేపట్టారు.

## కస్తూరిబా పాఠశాలను సందర్శించిన డీఈవో, డి సి డి ఓ





బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 17: నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రెడ్డి, కస్తూరిబా పాఠశాలలకు సంబంధించిన డిసిడిఓ జ్యోతి శుక్రవారం బండి ఆత్మకూరు లోని కస్తూరిబా పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా డిఇఓ జనార్దన్ రెడ్డి పాఠశాల లోని అన్ని తరగతులను పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సంవత్సరానికి సంబంధించి పాఠశాలలో ఎన్ని కొత్తగా అడ్మిషన్లు వచ్చాయని ఇన్చార్జి ప్రిన్సిపాల్ అనురాధను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థినుల పట్ల గౌరవంగా మసలుకోవాలని సూచించారు. డి సి డి ఓ జ్యోతి పాఠశాలల్లోని వంటగదులను పరిశీలించారు. పిల్లలకు పరిశుభ్రమైన రుచికరమైన భోజనాన్ని అందించాలని పేర్కొన్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి యశోద కూడా పాల్గొన్నారు.

# మెగా పీటీఎం ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలి.



- జూలై 24న ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో 4వ మెగా పీటీఎం నిర్వహణ.
- తల్లికి వందనం సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలి.
- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

ఈ నెల 24న నిర్వహించనున్న నాలుగో మెగా పేరెంట్ - టీచర్ మీటింగ్ (పీటీఎం)ను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా, పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశించారు. గురువారం రాత్రి కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి మెగా పీటీఎంపై సంబంధిత అధికారులతో వీడియో సమావేశం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలు మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మాత్రమే మెగా పీటీఎంను నిర్వహించాలని, కార్యక్రమంలో తల్లిదండ్రుల భాగస్వామ్యాన్ని పెంపొందించడంతో పాటు విద్యార్థుల విద్యా ప్రగతి, ఆరోగ్యం, పాఠశాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పిల్లల ద్వారా స్థానికంగా లభించే పర్యావరణహిత సామగ్రితో ఆహ్వాన పత్రికలు తయారు చేసి తల్లిదండ్రులకు అందించాలని సూచించారు. గతంలో ఎక్కువగా తల్లులే హాజరైన నేపథ్యంలో ఈసారి తండ్రులు కూడా తప్పనిసరిగా పాల్గొనేలా ప్రత్యేక ఆహ్వానాలు పంపాలని, పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు ఇద్దరూ కలిసి హాజరయ్యేలా అవగాహన కల్పించాలని తెలిపారు. మెగా పీటీఎంపై అన్ని సోషల్ మీడియా వేదికల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు.

**తల్లికి వందనం సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు**

'తల్లికి వందనం' పథకానికి సంబంధించిన ఆధార్ అనుసంధానం, ఎన్‌పీసీఐ ఇన్‌యాక్టివేషన్, బ్యాంకు ఖాతా - ఫోన్ నంబర్ లింకేజీ, హౌస్‌హోల్డ్ మ్యాపింగ్ వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఏర్పాటు చేసిన 76 ప్రత్యేక ఆధార్ కేంద్రాల సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని, ఎంఈఓలు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, ప్రధానోపాధ్యాయులు సమన్వయంతో సుమారు 2,900 పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ఈ నెల 21, 22 తేదీల్లో లబ్ధిదారుల ఖాతాల్లో నిధులు జమయ్యే నేపథ్యంలో అర్హులందరికీ ఒకేసారి ప్రయోజనం అందేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు.

**లీప్ యాప్ వినియోగం తప్పనిసరి**

ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు, మధ్యాహ్న భోజన పథకం, పాఠశాలల పర్యవేక్షణ తదితర వివరాలు లీప్ యాప్ ఆధారంగానే సమీక్షించబడుతున్నందున యాప్‌ను సమర్థవంతంగా వినియోగించాలని కలెక్టర్ పేర్కొన్నారు. మెగా పీటీఎం నాటికి ప్రతి తల్లిదండ్రి మొబైల్‌లో లీప్ యాప్‌ను డౌన్‌లోడ్ చేయించి వినియోగించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ యాప్ ద్వారా విద్యార్థుల హాజరు, మార్కులు, ఆరోగ్య వివరాలు, మధ్యాహ్న భోజన సమాచారం తెలుసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.

**హెల్త్ కార్డులు, ప్రోగ్రెస్ కార్డులు సిద్ధం చేయాలి**

విద్యార్థులకు హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులతో పాటు హెల్త్ కార్డులను కూడా అందించాలని, ఇంకా పూర్తి కాని ఆరోగ్య పరీక్షలను స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులతో సమన్వయం చేసి పూర్తి చేయించాలని కలెక్టర్ సూచించారు. ఈసారి మెగా పీటీఎంలో రంగవల్లుల పోటీలు, క్రీడా పోటీలు, పునాది అక్షరాస్యత-సంఖ్యాజ్ఞానం (ఎఫ్ఎల్ఎన్)పై అవగాహన, ఐఎఫ్‌పీ ప్యానెళ్ల పనితీరు పరిశీలన, విద్యార్థుల కిట్ల పంపిణీ, 'డ్రగ్స్ వద్దు బ్రో' అంశంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు.

**పాఠశాల అభివృద్ధి, పరిశుభ్రతపై దృష్టి**

పాఠశాల అభివృద్ధి పనుల పురోగతిని ఫొటోలతో సహా రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికల రూపంలో పంపించాలని, కొనసాగుతున్న మోడల్ పనులను అక్టోబర్ నాటికి పూర్తి చేయాలని సూచించారు. మధ్యాహ్న భోజన పథకంలో ప్రభుత్వం విడుదల చేసే ఏకరీతి మెనూనే అమలు చేయాలని, రాయలసీమ ప్రాంతీయ రుచులకు అనుగుణంగా రూపొందించిన మెనూను పాటించాలని పేర్కొన్నారు. పాఠశాలల్లో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, వంటశాలలు, వరండాలను డీప్ క్లీనింగ్ చేసి ఈగలు, అపరిశుభ్రత లేకుండా చూడాలని ఆదేశించారు.

**గ్రీన్ పాస్‌పోర్ట్, డోనర్ యాప్‌పై ప్రత్యేక దృష్టి**

పాఠశాలల్లో నాటిన మొక్కలకు సంబంధించిన గ్రీన్ పాస్‌పోర్ట్ వివరాలను తప్పనిసరిగా అప్‌డేట్ చేయాలని సూచించారు. పాఠశాలల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు, దాతల సహకారం పెంచేందుకు డోనర్ యాప్‌ను విస్తృతంగా ప్రచారం చేయాలని, మౌలిక సదుపాయాలకు సంబంధించిన విరాళాల వివరాలను యాప్‌లో నమోదు చేయాలని తెలిపారు. జూలై 24న ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యే మెగా పీటీఎంలో తల్లిదండ్రులకు స్వాగతం, లీప్, డోనర్ యాప్‌ల కోసం హెల్ప్‌డెస్క్‌లు, తరగతి గదుల్లో ఉపాధ్యాయులు-తల్లిదండ్రుల వ్యక్తిగత సమావేశాలు, విద్యార్థుల ప్రగతి, ప్రవర్తన, ఎఫ్ఎల్ఎన్ అంశాలపై చర్చలు నిర్వహించాలని తెలిపారు. అనంతరం విద్యా సామగ్రి ప్రదర్శన, క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలు, లీప్ యాప్ ప్రదర్శన, డోనర్ యాప్ నమోదు, ముఖ్య అతిథుల సందేశాలు, ప్రశ్నోత్తర కార్యక్రమం నిర్వహించి, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కింద భోజన వడ్డనతో కార్యక్రమాన్ని ముగించాలని పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలల్లో మెగా పీటీఎంను విజయవంతంగా నిర్వహించి, విద్యార్థుల అభ్యాస నాణ్యతతో పాటు తల్లిదండ్రుల భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# ఆగస్టు 1 నాటికి "వన్ మంత్ - ఫోర్ విజిట్" అర్జీల పరిష్కారం పూర్తి చేయాలి.

**రెవెన్యూ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి పెండింగ్ తగ్గించాలి.**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న "వన్ మంత్ - ఫోర్ విజిట్" కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను నిర్దేశిత గడువులోగా పూర్తిస్థాయిలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మండల స్థాయి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ఆళ్లగడ్డ, శ్రీశైలం నియోజకవర్గాల మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ప్రజా సమస్యల పరిష్కారాల పురోగతిని సమీక్షించారు.


ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మండల స్థాయిలోనే ప్రజా సమస్యలకు త్వరితగతిన పరిష్కారం కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతి నెల నాలుగు శుక్రవారాలు ప్రత్యేక గ్రీవెన్స్ కా ం ్ య ( క ్ వ ా న ్న ని ర్వ హి ా స్తో ం ద న్నా ర ు . కార్యక్రమంలో స్వీకరించిన ప్రతి అర్జీని బాధ్యతగా తీసుకుని సకాలంలో పరిష్కరించడం అధికారుల ప్రధాన కర్తవ్యమని స్పష్టం చేశారు. ఆళ్లగడ్డ మండలంలో ఇప్పటివరకు 838 అర్జీలు స్వీకరించగా 680 పరిష్కరించి 158 పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. చాగలమర్రి మండలంలో 351 అర్జీలకు గాను 209 పరిష్కరించి 142 పెండింగ్‌లో ఉండగా, రుద్రవరం మండలంలో 326 అర్జీలకు గాను 181 పరిష్కరించి 145 పెండింగ్‌లో ఉన్నట్లు వివరించారు. ఈ మూడు మండలాల్లో ప్రధానంగా రెవెన్యూ సంబంధిత దరఖాస్తులే అధికంగా పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొంటూ, వాటిని ఆగస్టు 1వ తేదీలోపు పూర్తిగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

అలాగే శ్రీశైలం నియోజకవర్గంలోని వెలుగోడు, మహానంది మండలాల్లో పెండింగ్‌లో ఉన్న అర్జీలను కూడా ఆగస్టు 1వ తేదీలోపు పూర్తిస్థాయిలో పరిష్కరించాలని సూచించారు. మిగిలిన మండలాల్లో ఉన్న పెండింగ్ దరఖాస్తులను వచ్చే శుక్రవారం నాటికి పూర్తి చేసి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. పెండింగ్‌కు గల కారణాలపై కలెక్టర్ అధికారులను ప్రశ్నించగా, ఆర్ఓఆర్ సంబంధిత నోటీసులు జారీ చేసినట్లు, 22-ఏ ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపిస్తున్నట్లు సంబంధిత అధికారులు కలెక్టర్ కు నివేదించారు. శుక్రవారం వెలుగోడులో నిర్వహించిన ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమంలో 550 కొత్త అర్జీలు స్వీకరించినట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్, సంబంధిత రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహసీల్దార్లు, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కరించడమే లక్ష్యం

**ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ**





ఆళ్లగడ్డ ప్రతినిధి జులై 17, పల్లె వెలుగు ఆళ్లగడ్డ నియోజకవర్గ ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించి, ప్రభుత్వ సేవలను వేగంగా వారి చెంతకు చేర్చడమే ప్రధాన లక్ష్యమని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ తెలిపారు. శుక్రవారం తమ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన ప్రజలను ఆమె నేరుగా కలుసుకోని, వారి సమస్యలను, వినతులను స్వయంగా అడిగి తెలుసుకున్నాను. వెంటనే సంబంధిత శాఖల అధికారులతో చరవాణిలో మాట్లాడి, ఆయా సమస్యలకు తక్షణమే శాశ్వత పరిష్కారం చూపాలంటూ ఆదేశాలు జారీ చేశారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేయడమే నా ప్రథమ బాధ్యతగా భావిస్తున్నానని ఆమె తెలిపారు.

# వ్యక్తిపై కత్తితో దాడి చేసిన యువకులు అరెస్టు

**-చట్టాన్ని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు డీఎస్పీ శ్రీనివాసరావు**






ఆళ్లగడ్డ ప్రతినిధి జులై 17, పల్లె వెలుగు ఆళ్లగడ్డ పట్టణంలోని పాత బస్టాండ్ ప్రాంతంలో సమీర్ అనే వ్యక్తిపై కత్తితో దాడి చేసిన నలుగురు యువకులను అరెస్టు చేసినట్లు ఆళ్లగడ్డ డిఎస్పి శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం స్థానిక పట్టణ పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 14వ తేదీ రాత్రి 9:30 గంటల సమయంలో సమీర్ అనే వ్యక్తిపై నలుగురు వ్యక్తులు కత్తులతో దాడిచేసి పరారయ్యారన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఆళ్లగడ్డ పట్టణ శివారులోని జాతీయ రహదారిపై ఉన్న ఏవీ గోడౌన్ దగ్గర దోష హౌస్ సమీపంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న నిందితులను పట్టణ సీఐ నాగరాజారావు, ఎస్సై చిన్న వీరయ్య, సిబ్బంది వారినీ అదుపులోకి తీసుకున్నారన్నారు. పోలీసుల విచారణలో నిందితులు తమ నేరాన్ని అంగీకరించారని, అరెస్టు అయిన వారిలో మునగాల పెద్ద ఏల్లాలు, కురుబ వెంకట సుధీర్, తలారి నరేంద్ర, అలాగే దూదేకుల హుస్సేన్ ఉన్నారన్నారు. నిందితుల దగ్గర నుండి రెండు మోటార్ బైకులు ఒక కత్తి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ప్రేమ వ్యవహారమే ఈ దాడికి ప్రాథమిక కారణంగా గుర్తించినట్టు తెలిపారు. నిందితులను కోర్టులో హాజరు పరచనున్నట్లు తెలిపారు అలాగే నియోజకవర్గంలో అసాంఘిక కార్యక్రమాలు చట్టాన్ని ఉల్లంఘిస్తే ఎంతటి వారైనా సరే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రంలో సి ఐ నాగరాజారావు, ఎస్ ఐ లు చిన్న పిరయ్య, శ్రీనివాస గౌడ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కీసరలోని బార్.6 లో అధిక ధరల వసూళ్లు..?

- రూ.30 విలువైన 2 లీటర్ల వాటర్ బాటిల్‌కు రూ.50 వసూలు చేస్తున్నారంటూ వినియోగదారుల ఆరోపణలు
- ఎక్సైజ్ శాఖ స్పందించాలని ప్రజల డిమాండ్






కీసర: (పల్లె వెలుగు) మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కీసరలోని బార్6 వినియోగదారుల నుంచి అధిక ధరలు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మార్కెట్‌లో సుమారు రూ. 20కు లభించే 2 లీటర్ల వాటర్ బాటిల్‌ను రూ. 50కు విక్రయిస్తున్నారని పలువురు కస్టమర్లు ఆరోపిస్తున్నారు. ఎంఆర్పీ (వీ౹ాా) కంటే ఎక్కువ ధరలకు వస్తువులు విక్రయించడం వినియోగదారుల హక్కులకు విరుద్ధమని స్థానికులు పేర్కొంటున్నారు. బార్‌లలో నీటి బాటిళ్లు, శీతల పానీయాలు, ఇతర వస్తువులను అధిక ధరలకు విక్రయిస్తున్నారనే ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో సంబంధిత అధికారులు తనిఖీలు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు. ఈ ఆరోపణలపై ఎక్సైజ్ శాఖ అధికారులు స్పందించి, వాస్తవాలను పరిశీలించి నిబంధనల ఉల్లంఘన జరిగితే తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# కొలిమిగుండ్లలో నీటి కష్టాలకు అండగా గూలి నాగేశ్వర్ రెడ్డి

**సొంత ట్రాక్టర్‌తో తాగునీటి సరఫరా.. కాలనీవాసులకు తాత్కాలిక ఊరట**



కొలిమిగుండ్ల, (జూలై 17 పల్లె వెలుగు న్యూస్ )రిపోర్టర్ మహేష్: కొలిమిగుండ్ల గ్రామంలోని కొన్ని కాలనీల్లో నెలకొన్న తాగునీటి సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో కొలిమిగుండ్ల గ్రామానికి చెందిన తెలుగు దేశం పార్టీ నాయకుడు గూలి నాగేశ్వర్ రెడ్డి తన సొంత ట్రాక్టర్--నీటి ట్యాంకర్ ద్వారా కాలనీవాసులకు తాగునీటిని సరఫరా చేసి మానవత్వాన్ని,చాటుకున్నారు.నీటి కోసం మహిళలు బిందెలతో వేచి ఉండాల్సిన పరిస్థితిని గుర్తించిన ఆయన వెంటనే స్పందించి, స్వచ్ఛందంగా నీటిని అందించారు. దీంతో చిన్నారులు, మహిళలు, వృద్ధులు కొంతమేర ఉపశమనం పొందారు. ప్రజలు గూలి నాగేశ్వర్ రెడ్డి సేవాభావాన్ని,అభినందిస్తూ, గ్రామంలో శాశ్వత తాగునీటి సమస్యకు అధికారులు తక్షణమే పరిష్కారం చూపాలని కోరారు.

# పంటల భీమా ప్రిమియర్ ప్రభుత్వమే చెల్లించాలి ఆంధ్రప్రదేశ్ రైతు సంగం డిమాండ్

(పల్లె వెలుగు న్యూస్ )ప్రతినిధి మహేష్ :- బనగానపల్లె సిపిఐ కార్యాలయం ఆవరణలో




రైతు సంఘం సమావేశం జరిగింది ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సుబ్బారెడ్డి +.సోమన్న మాట్లాడుతూ,ఎల్ నీనో ప్రభావం తో వర్షాలు తక్కువగా పడడం తో రైతులు సాగు చేసిన పంటలకు నష్టం వాటిల్లే అవకాశం ఉందని వారు అన్నారు రైతులతో పంటల భీమా నగదు చెల్లించాలని చెప్పడం సరికాదని వారు అన్నారు గత ప్రభుత్వము లో కరోనా సమయం లోను ప్రభుత్వమే బీమా చెల్లించిందని గుర్తు చేశారు రైతులకు అండగా ఉంటామని చెప్పిన ప్రభుత్వం ఇప్పుడు రైతులపై భారం మోపడం తగదని పుట్టెడు కష్టాలతో ఉన్న రైతన్నకు ప్రభుత్వం అండగా ఉండాలని బీమా ప్రీమియర్ ప్రభుత్వమే చెల్లించి రైతన్న ను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు ఈ పరిస్థితి లో అగ్రికల్చర్ అధికారులు గ్రామాల్లో పర్యటించి రైతులకు అవగాహన కల్పిశేచాలని వారన్నారు సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి శివయ్య..మండల సమితి సభ్యులు శివ నాగయ్య..రైతు మద్దిలేటి పాల్గొన్నారు..

# జగనన్న 2.0 సూపర్ యాప్ ను ఆవిష్కరించిన వైయస్సార్సీపి నాయకులు..

పాణ్యం జులై 17 పల్లె వెలుగు : నంద్యాల జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జగనన్న 2.0 సూపర్ యాప్ ను ఆవిష్కరించిన జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు.




గురువారం మాచి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి స్వయంగా ప్రకటించినటువంటి జగన్ 2.0 యాప్ ప్రజలలో విశేషం స్పందన లభించింది ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు అందరూ ఈ యాప్ ను ఉపయోగించుకొని కిందిస్థాయి కార్యకర్త నుంచి అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి వరకు పార్టీకి అనుసంధానం అయ్యేవిధంగా ఈ యాప్ ను రూపొందించడం జరిగిందని తెలియజేశారు.వారు మాట్లాడుతూ పత్రిక టీవీ సోషల్ మీడియాలో మన ప్రజా వ్యతిరేక విధానాలు పూర్తిస్థాయిలో వెళ్లకుండా ప్రభుత్వం స్వేచ్ఛను సంకెళ్లు విధించింది కావున ఈ యాప్ మనందరికీ మన విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడానికి ఉపయోగపడుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు దాల్ మిల్ అమీర్, జిల్లా జనరల్ సెక్రెటరీ సోమశేఖర్ రెడ్డి, యువజన విభాగం నాయకులు గుండం నాగేశ్వర్ రెడ్డి, సన్నల సాయిరాం రెడ్డి, పెసరవాయి శ్రీకాంత్ రెడ్డి, జయప్రకాష్ నారాయణ రెడ్డి ,సద్దల చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

## ధోన్, బేతంచెర్ల మండలాల్లో నేడు 4 గంటల పాటు విద్యుత్ అంతరాయం



బేతంచెర్ల పల్లె వెలుగు ప్రతినిధి (జులై 17):- 132 ఖఎ సబ్ స్టేషన్ లో మరమ్మతులు నిర్వహించనున్నందున రేపు శనివారం, 18-07-2026 న ధోన్ పట్టణం, ధోన్ మరియు బేతంచెర్ల మండలాల్లోని రంగాపురం, గుటుపల్లె సబ్ స్టేషన్ల పరిధిలో విద్యుత్ అంతరాయం ఉండనుంది. ఇది మధ్యాహ్నం 1:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు ఉంటుందని ధోన్ విద్యుత్ శాఖ డిప్యూటీ జుజు నాగేంద్ర గారు తెలిపారు. అయితే రైతులకు మాత్రం ఉదయం 4:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు త్రీఫేజ్ విద్యుత్ సరఫరా ఉంటుందన్నారు. ప్రజలు, రైతులు ఈ మార్పులను గమనించి సహకరించాలని కోరారు.

# త్వరలో ఆదోని పర్యటిస్తున్న నారా లోకేష్.

**రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కలిసిన ఆదోని యువ నాయకులు మారుతి నాయుడు.**





ఆదోని (పల్లె వెలుగు): శుక్రవారం ఉండవల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ ఆదోని తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మారుతి నాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆదోని నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఆదోని యువత ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల శాశ్వత భవనాల నిర్మాణానికి నిధులు కేటాయించి, భవనాలను పూర్తి చేసి తరగతులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అసంపూర్తిగా నిలిచిపోయిన ఇండోర్ స్టేడియం పనులను వెంటనే పునఃప్రారంభించి, దానికి అనుబంధంగా విశాలమైన క్రీడా మైదానాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే ఆదోని నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో కేటగిరీ-1 మరియు కేటగిరీ-2 పాఠశాలల్లో తీవ్రమైన ఉపాధ్యాయుల కొరత ఉన్నందున, డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయుల పోస్టులను మంజూరు చేసి విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ దృష్టికి తీసుకొనివెళ్లి ఈ వినతులపై స్పందించిన నారా లోకేష్ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు పాఠశాలలకు ఏమాత్రం తీసిపోకుండా అత్యున్నత ప్రమాణాలతో అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. అలాగే ఆదోని డిగ్రీ కళాశాల భవనాల నిర్మాణానికి అవసరమైన చర్యలు వేగవంతం చేసి,త్వరలోనే నిధులు కేటాయించి భవనాలను పూర్తి చేసి తరగతులు ప్రారంభించే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.అనంతరం ఆదోని నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలు, పార్టీ కార్యకర్తలతో సమావేశం కోసం త్వరలోనే ఆదోనిలో పర్యటించనున్నట్లు నారా లోకేష్ కు మారుతి నాయుడు తెలిపారు.

ఈ సమావేశంలో రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి వెంకటేష్ చౌదరి మరియు వన్నెల లోకేష్ పాల్గొన్నారు.

# ఉయ్యాలవాడ మండలంలో ప్రజలకు పరిశుభ్రమైన సురక్షితమైన తాగునీరు అందేలా చర్యలు తీసుకుంటాం

**- ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ**






ఉయ్యాలవాడ జూలై 17 పల్లె వెలుగు ఉయ్యాలవాడ మండలంలో రానున్న తాగునీటి సమస్యలను దృష్టిలో ఉంచుకుని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

శుక్రవారం నాడు జరిగిన ఈ సమావేశానికి ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ, ఎంపీడీవో, పంచాయతీ సెక్రటరీలు, గ్రామ నాయకులు హాజరై గ్రామాల వారీగా సమస్యలను సమీక్షించారు.

ప్రతి గ్రామానికి అవసరమైన మోటార్లు, బోర్లు, పైప్‌లైన్ మరమ్మతులు, డీపెనింగ్ వంటి అవసరాలను గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేశామన్న ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ . రాబోయే 3--4 నెలల పాటు తాగునీటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. అత్యవసర పనుల కోసం సుమారు రూ. 2.5 కోట్ల ప్రతిపాదనలు జిల్లా కలెక్టర్‌కు పంపినట్లు అధికారులు తెలిపారు. ఎమ్మెల్యే కలెక్టర్‌తో మాట్లాడి అవసరమైన నిధులు త్వరగా మంజూరు చేయాలని కోరనున్నట్లు తెలిపారు. నీటి సమస్య తీవ్రత పెరగకముందే 10--15 రోజుల ముందుగానే ప్రణాళిక రూపొందించి సమావేశం నిర్వహించినట్లు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పేర్కొన్నారు.

అవసరమైన చోట కొత్త మోటార్లు, బోర్లు, పైప్‌లైన్ మరమ్మతులు, ఇతర తక్షణ పనులు చేపట్టాలని నిర్ణయించారు.

ఉయ్యాలవాడ మండలంలో భూగర్భజలాల్లో ఉప్పు, మట్టి ఎక్కువగా ఉండటంతో బోరు నీటిని తాగడానికి ప్రజలు ఉపయోగించలేకపోతున్నారని వివరించారు. మండలంలోని దాదాపు అన్ని గ్రామాల్లో ఆర్‌ఓ ప్లాంట్లు ఉన్నప్పటికీ, మూడు గ్రామాల్లో లేవని గుర్తించారు. ఆ మూడు గ్రామాల్లో డీఎంఎఫ్ నిధుల ద్వారా ఆర్‌ఓ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరనున్నట్లు తెలిపారు. తాగునీటిని మరింత శుద్ధి చేసేందుకు అదనపు ఫిల్టర్ల ఏర్పాటు కోసం సుమారు రూ.1 నుంచి రూ.1.5 కోట్ల ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.

అవసరమైన నిధులను ప్రభుత్వం లేదా జిల్లా పరిపాలన ద్వారా సమకూర్చేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ హామీ ఇచ్చారు.

భవిష్యత్తులో ఉయ్యాలవాడ మండల ప్రజలకు పరిశుభ్రమైన, సురక్షితమైన తాగునీరు అందేలా అన్ని చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

గ్రామాల నుంచి వచ్చిన ప్రతి వినతిని ప్రాధాన్యంగా తీసుకుని వెంటనే పనులు ప్రారంభించేందుకు అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు.

# YONO లింక్ నొక్కితే రూ.4 లక్షలు ఖాళీ.. గుజరాత్ వెళ్ళి గురితప్పకుండా పట్టుకున్న కర్నూలు పోలీసులు!

- **మొబైల్ హ్యాక్ చేసి క్షణాల్లో అకౌంట్ ఊడ్చేసిన కేటుగాళ్లు**
- **ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాలతో గుజరాత్‌లో ఆపరేషన్ సక్సెస్**
- **అహ్మదాబాద్‌లో ఇద్దరు నిందితుల అరెస్ట్.. బాధితుడికి నగదు అందజేత**



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ఒక్క అజాగ్రత్త లింక్.. జీవితకాల కష్టాన్ని ఆవిరి చేసింది! తెలియని లింక్‌ను క్లిక్ చేయడమే ఆ బాధితుడు చేసిన పాపమైంది. క్షణాల వ్యవధిలో ఫోన్ హ్యాక్ అయింది.. అకౌంట్‌లో ఉన్న రూ.4 లక్షలు మాయమయ్యాయి. సైబర్ నేరగాళ్లు గుజరాత్‌లో కూర్చొని కర్నూలు వ్యక్తిని నిలువునా ముంచేశారు. అయితే, కేటుగాళ్లు ఎంతటి ముదుర్లైనా, కర్నూలు ఖాకీల ముందు వారి ఆటలు సాగలేదు. సాంకేతిక పరిజ్ఞానంతో నిందితుల గుట్టు రట్టు చేసిన పోలీసులు, ఏకంగా గుజరాత్‌కు వెళ్లి నిందితుల మెడలు వంచి, బాధితుడి సొమ్మును పైసాతో సహా రికవరీ చేశారు.

లింక్ క్లిక్ చేయడమే ఆలస్యం.. అకౌంట్ స్వాహా!

కర్నూలు పట్టణానికి చెందిన దండు నాగరాజు మొబైల్‌కు ఇటీవల ఒక గుర్తుతెలియని 'యోనో' యాప్ లింక్ వచ్చింది. అది నిజమైన లింక్ అనుకుని నాగరాజు క్లిక్ చేయడంతో ముఠా రంగంలోకి దిగింది. ఆయన మొబైల్ ఫోన్‌తో పాటు బ్యాంకు ఖాతాను కూడా తమ ఆధీనంలోకి తీసుకున్న సైబర్ దొంగలు, క్షణాల్లో అకౌంట్ నుంచి సుమారు రూ.4 లక్షలను వివిధ క్రెడిట్ కార్డులకు బదిలీ చేసుకున్నారు. తాను మోసపోయానని గ్రహించిన బాధితుడు లబోదిబోమంటూ కర్నూలు నాల్గవ పట్టణ పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించారు.

**గుజరాత్‌లో కర్నూలు పోలీసుల 'సింగం' స్టైల్ ఆపరేషన్**

కేసు నమోదు కాగానే కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఐపీఎస్ తీవ్రంగా పరిగణించారు. సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి సహకారంతో సాంకేతికంగా విశ్లేషించి నిందితులు గుజరాత్‌లో ఉన్నట్లు పక్కా సమాచారం సేకరించారు. వెంటనే ఫోర్త్ టౌన్ సీఐ విక్రమ్ సింహా ఆధ్వర్యంలో ఎస్ఐ చంద్రశేఖర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ జీసస్‌లతో కూడిన ప్రత్యేక బృందం గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్‌కు దూసుకెళ్లింది. అక్కడ స్థానిక పోలీసుల సాయంతో నిందితులైన 1) యాసిన్ యూసుఫ్ భాయ్ పిపాడ్వాలా, 2) ఆవేశ్ యాసిన్ పిపాడ్వాలాలను వలపన్ని పట్టుకున్నారు.

**సొమ్ము వాపస్.. బాధితుడి కళ్లలో ఆనందం!**

నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు వారి నుంచి అపహరించిన రూ.4 లక్షల నగదును పూర్తిగా రికవరీ చేశారు. చట్టపరమైన ప్రక్రియల అనంతరం ఆ నగదును బాధితుడు దండు నాగరాజుకు అందజేశారు. పోయాయనుకున్న డబ్బులు తిరిగి రావడంతో బాధితుడు పోలీసులకు కృతజ్ఞతలు తెలుపుతూ భావోద్వేగానికి గురయ్యాడు.

లింకులు నొక్కితే లబోదిబోమనాల్సిందే: ఎస్పీ విక్రాంత్ పాటిల్ హెచ్చరిక

ఈ విజయవంతమైన ఆపరేషన్ అనంతరం కర్నూలు ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ గారు ప్రజలకు ఘాటైన హెచ్చరికలు జారీ చేశారు.

"మొబైల్‌కు వచ్చే అపరిచిత, అనుమానాస్పద లింకులను ఎట్టి పరిస్థితుల్లోనూ క్లిక్ చేయవద్దు."

"బ్యాంకు వివరాలు, ఓటీపీలు (ఌూ), పిన్ నంబర్లు ప్రాణం పోయినా ఎవరికీ చెప్పకండి."

"ఒకవేళ పొరపాటున సైబర్ మోసానికి గురైతే, ఏమాత్రం ఆలస్యం చేయకుండా గోల్డెన్ అవర్‌లో 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు కానీ, లేదా సమీప పోలీస్ స్టేషన్‌లో కానీ వెంటనే ఫిర్యాదు చేయాలి" అని స్పష్టం చేశారు.

కేసును చాకచక్యంగా ఛేదించిన ఫోర్త్ టౌన్ మరియు సైబర్ క్రైమ్ పోలీస్ బృందాన్ని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# రైల్వే లైన్ సర్వే పనులు త్వరితగతిన ప్రారంభించాలని

☛దక్షిణ రైల్వే అధికారులకు వినతిపత్రం

☛ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి,

ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూలై 17 ఎమ్మిగనూరు నియోజకవర్గ అభివృద్ధికి అత్యంత కీలకమైన తొర్నగల్ ఎమ్మిగనూరు కర్నూలు ప్రతిపాదిత రైల్వే లైన్ సాకారం దిశగా ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి మరో కీలక అడుగు వేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సిఫారసు లేఖతో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ని కలిసి, ఈ ప్రతిష్టాత్మక రైల్వే ప్రాజెక్టుకు సంబంధించిన సర్వే పనులను త్వరితగతిన ప్రారంభించాలని కోరిన ఎమ్మెల్యే , ఆ ప్రక్రియను నిరంతరం అనుసరిస్తున్నారు. విశాఖపట్నంలోని దక్షిణ రైల్వే (ాశీబ్ష్ర జశ్రీర్ ఘఅశ్రీఘఎ) ప్రధాన కార్యాలయంలో జనరల్ మేనేజర్ (+పీ) కార్యాలయానికి చెందిన జూ=ా మరియు ాాణలను కలిసి, ప్రతిపాదిత తొర్నగల్



ఎమ్మిగనూరు కర్నూలు రైల్వే లైన్ సర్వే పనులను వెంటనే ప్రారంభించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని వినతిపత్రం సమర్పించారు. ఈ రైల్వే మార్గం అందుబాటులోకి వస్తే ఎమ్మిగనూరు నియోజకవర్గంతో పాటు రాయలసీమ ప్రాంత ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు, పారిశ్రామిక అభివృద్ధి, వాణిజ్య అవకాశాల విస్తరణ, రైతులు మరియు చేనేత రంగానికి కొత్త మార్కెట్ అవకాశాలు, యువతకు ఉపాధి అవకాశాలు మరింత పెరుగుతాయని ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గ ప్రజల ఎన్నో సంవత్సరాల కల అయిన ఈ రైల్వే ప్రాజెక్టును సాకారం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం మరియు రైల్వే అధికారులతో నిరంతర సమన్వయం కొనసాగిస్తూ పూర్తిస్థాయిలో కృషి చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు

# ఆటోలో గుట్టుగా 'గోల్డ్' గిల్లేసింది.. అడ్డంగా బుక్కైంది!

- మహిళ దృష్టిమళ్లించి బంగారు హారం చోరీ
- కేకలు వేసిన బాధితురాలు.. వెంటాడి పట్టుకున్న కానిస్టేబుల్
- తమిళనాడు కిలాడీ లేడీ అరెస్ట్.. 2.85 తులాల బంగారం స్వాధీనం



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో సహప్రయాణికురాలిగా నటించింది.. అదను చూసి బాధితురాలి దృష్టి మళ్లించింది.. క్షణాల్లో మెడలోని బంగారు పుస్తెల హారాన్ని కత్తిరించి పరారవ్వాలని చూసింది.. కానీ, బాధితురాలి అరుపులు, పోలీసుల అప్రమత్తతతో ఆ కిలాడీ లేడీ ఆటలు సాగలేదు. సినిమా సీన్‌ను తలపించేలా కానిస్టేబుల్ వెంటాడి పట్టుకోవడంతో చెన్నై ముఠాకు చెందిన సదరు దొంగలమారి మహిళ పోలీసులకు చిక్కింది. కర్నూలు నగరంలో సంచలనం సృష్టించిన ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి...

**ఆటోలో స్కెచ్.. దిగేటప్పుడు గుంభనంగా చోరీ!**

కొలిమిగుండ్ల మండలానికి చెందిన ఓ మహిళ నిన్న పెద్దపాడు గ్రామం నుండి కర్నూలుకు ఆటోలో బయలుదేరింది. ఇదే ఆటోలో తమిళనాడుకు చెందిన ఎసక్కీ అమ్మాల్ (36) అనే మహిళ కూడా తోటి ప్రయాణికురాలిగా ఎక్కింది. బాధితురాలితో మాటలు కలుపుతూ నమ్మకం కుదుర్చుకుంది. ఆటో కర్నూలు టౌన్‌లోని గోపి హోటల్ సమీపంలోకి రాగానే బాధితురాలు దిగడానికి సిద్ధమైంది. సరిగ్గా అదే సమయంలో నిందితురాలు బాధితురాలి దృష్టి మళ్లించింది. అత్యంత చాకచక్యంగా ఆమె మెడలో ఉన్న 2.85 తులాల బంగారు పుస్తెల హారాన్ని కత్తిరించి, జేబులో వేసుకుని అక్కడి నుంచి జారుకునేందుకు ప్రయత్నించింది.

**ఫిల్మీ స్టైల్లో చేజింగ్.. మహిళల సాయంతో అరెస్ట్**

మెడలో హారం మాయమవడాన్ని గమనించిన బాధితురాలు ఒక్కసారిగా గట్టిగా కేకలు వేసింది. సరిగ్గా అదే సమయంలో అక్కడ బీట్ డ్యూటీలో ఉన్న కర్నూలు నాల్గవ పట్టణ పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ పి. రామకృష్ణ తీవ్రంగా స్పందించారు. నిందితురాలు పారిపోతుండగా కానిస్టేబుల్ వెంబడించారు. స్థానికంగా ఉన్న కొందరు మహిళల సహకారంతో ఆమెను చుట్టుముట్టి చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నారు.

**తమిళనాడు ముఠా గుట్టు రట్టు..**

బాధితురాలి ఫిర్యాదు మేరకు కర్నూలు ఫోర్త్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి నిందితురాలిని విచారించగా అసలు విషయం వెలుగుచూసింది. పట్టుబడిన కిలాడీ లేడీ తమిళనాడులోని తూత్తుకుడి జిల్లా, కోవిల్‌పట్టికి చెందిన ఎసక్కీ అమ్మాల్ (భర్త సురేష్) గా గుర్తించారు. నిందితురాలి నుంచి దొంగిలించిన రూ. లక్షల విలువైన 2.85 తులాల బంగారు హారాన్ని పోలీసులు రికవరీ చేశారు. నిందితురాలిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. సమయస్ఫూర్తితో వ్యవహరించి నిందితురాలిని పట్టుకున్న కానిస్టేబుల్ రామకృష్ణను, సహకరించిన మహిళలను పోలీస్ ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు. ప్రయాణాల్లో అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీసులు ఈ సందర్భంగా ప్రజలను హెచ్చరించారు.

# గృహప్రవేశ మహోత్సవంలో,

**వైఎస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు కె.ఆర్. మురహరి రెడ్డి**



ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూలై 17 ఎమ్మిగనూరు గాంధీనగర్‌కు చెందిన జి. కిషోర్ కుమార్ (హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్) మరియు వారి సతీమణి శ్రీమతి మనోరంజని స్కూల్ అసిస్టెంట్ వారి నూతన గృహప్రవేశ మహోత్సవానికి హాజరైన వైఎస్సార్సీపీ కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు కె.ఆర్. మురహరి రెడ్డి నూతన దంపతుల గృహాన్ని సందర్శించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారి కుటుంబం నూతన గృహంలో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు, ఆనందాలతో వర్ధిల్లాలని, కుటుంబ సభ్యులందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు కిరణ్ కుమార్ , పరమేష్ సూర్య, నరసింహులు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు

# ఘనంగా కాశింతలలో వరుణయాగం

ఆళ్లగడ్డ ప్రతినిధి జూలై 17, పల్లె వెలుగు ఆళ్లగడ్డ పట్టణ శివారులోని



కాశింతల క్షేత్రంలోని కాశీ విశ్వేశ్వర స్వామి సన్నిధిలో శుక్రవారం ఘనంగా వరుణ యాగం నిర్వహించారు. ఆళ్లగడ్డ ప్రాంతం పాడిపంటలతో సస్యశ్యామలం కావాలని ఆకాంక్షిస్తూ ఆళ్లగడ్డ పట్టణ ఫర్టిలైజర్స్, ఫెస్టిసైడ్స్, సీడ్ డీలర్స్, డిస్ట్రిబ్యూటర్స్, కంపెనీ ఎంప్లాయిస్ సంయుక్తంగా ఈ వరుణయాగం నిర్వహించారు. పురోహితులు వారణాసి ప్రసాద శర్మ శాస్త్రక్తంగా వరునయాగం నిర్వహించారు. కలశాలను తలపై పెట్టుకుని కాశీనాయన గంగమ్మ శివయ్య ,శివుని శిఖర కలశాలకు కుంభాభిషేకం నిర్వహించారు. దంపతులు పూజా కార్యక్రమాల్లో పాల్గొని భక్తిశ్రద్ధలతో యాగం జరిపారు. హాజరైన భక్తులందరికీ అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో మహాలక్ష్మి సంస్థల అధినేత ఇంజెటి రంగేశ్వర్ రెడ్డి తోపాటు పలువురు డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు: ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో పాణ్యం



నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని పాణ్యం ఎమ్మెల్యే, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గౌరు చరిత రెడ్డి అన్నారు. శుక్రవారం మాధవినగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆమె 'గ్రీవెన్స్ డే' (ప్రజా సమస్యల పరిష్కార వేదిక) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో వచ్చిన ప్రజల నుంచి ఆమె స్వయంగా అర్జీలను స్వీకరించారు. ప్రజలు తమ గ్రామాలు, వార్డుల్లోని తాగునీరు, రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, పింఛన్లు, రేషన్ కార్డులు మరియు ఇతర వ్యక్తిగత, సామాజిక సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.

బాధితుల సమస్యలను ఓపిగ్గా విన్న గౌరు చరిత రెడ్డి , అక్కడికక్కడే కొన్ని సమస్యలపై సానుకూలంగా స్పందించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించకుండా, క్షేత్రస్థాయిలో పరిశీలించి తక్షణ చర్యలు తీసుకోవాలని ఫోన్ ద్వారా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజాప్రభుత్వంలో అర్జీదారులకు న్యాయం జరిగేలా చూస్తామని, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉంటామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# పాణ్యంలో 'మై టీడీపీ' యాప్ టార్గెట్ పూర్తి

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో పాణ్యం మండలంలో 'మై టీడీపీ' యాప్ స్పెషల్ ఇంటెన్సివ్



రివిజన్ (ాు×=) కార్యక్రమాన్ని 100 శాతం పూర్తి చేసిన బూత్ ఇన్‌చార్జులను ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు గౌరు వెంకట రెడ్డి సన్మానించారు. మాధవినగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో శాలువాలతో వారిని ఘనంగా సత్కరించారు. పార్టీ బలోపేతం, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో డిజిటల్ వేదికలు కీలకమని పేర్కొంటూ, ఇదే ఉత్సాహంతో సేవలు కొనసాగించాలని నాయకులు పిలుపునిచ్చారు.

# ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అన్న ప్రసాద వితరణ

నంద్యాల ప్రతినిధి. జూలై 17 . (పల్లె వెలుగు ):నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో శుక్రవారం అన్నప్రసాద వితరణ చేసినట్లు లయన్ పెసల శ్రీకాంత్ లయన్స్





క్లబ్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ సమన్వయకర్త తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 9 సంవత్సరాలుగా నంద్యాల ప్రభుత్వా సర్వజన ఆసుపత్రిలో వచ్చు పేషెంట్ల సహాయకులకు అన్న ప్రసాద వితరణ ప్రతిరోజు మధ్యాహ్నం 12 గంటలకు మరియు సాయంకాలం ఏడు గంటలకు చేస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం కీర్తిశేషులు ముక్కమళ్ళ గొల్ల లక్ష్మీదేవి వర్ధంతి సందర్భంగా కుమారుడు ముక్కమళ్ళ మహేష్ బాబు, భార్య లక్ష్మి కుమారి,ముక్కమళ్ళ గొల్ల శేఖర్ బాబు భార్య విజయ లక్ష్మి మనవడు జితేంద్ర యాదవ్ భార్య జ్యోతి , మనవడు జగదీష్ యాదవ్ , మనవరాళ్లు శ్రీవిద్య , హారిక భర్త రిషిక్ సభ్యుల సహకారంతో అన్న ప్రసాద వితరణ నిర్వహించామన్నారు.నంద్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో దూరప్రాంతాల నుంచి వైద్యం కొరకు ఎంతోమంది వస్తుంటారని వారికి ప్రత్యనిత్యం అన్న ప్రసాదం దాతల సహకారంతో నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 24 వరకు థియేటర్లలో "ఎస్ఐఆర్" అవగాహన దృశ్యాలు ప్రదర్శించాలి..!!



కడప, బ్యూరో చీఫ్ జూలై 17: ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు జిల్లాలోని అన్ని సినిమా థియేటర్లలో ఈ నెల 24 వ తేదీ వరకు ప్రచార దృశ్యాలు, చిత్రాలను తప్పకుండా ప్రదర్శించాలని... థియేటర్ యాజమాన్యాలు, అధికారులకు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే సమాచార శాఖ, రెవెన్యూ అధికారుల ద్వారా సంబంధిత సినిమా థియేటర్ యాజమాన్యాలకు సూచనలు అందించామని.. ఈ నెల 14 వరకు ఉన్న ఎస్.ఐ.ఆర్. గడువు 24వ తేదీ వరకు పొడిగింపుతో.. ప్రతి సినిమా ప్రారంభానికి ముందు, అలాగే విరామ సమయంలో ఈ నెల 24వ తేదీ వరకు తప్పనిసరిగా ఎస్ఐఆర్ అవగాహన దృశ్యాలు నిరంతరాయంగా ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు అన్ని సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేసి ఆదేశాలను కచ్చితంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

# జనతా వారధి కార్యక్రమంలో పాల్గొన్న కోడుమూరు మాజీ ఎమ్మెల్యే శ్రీ పరిగెల మురళీకృష్ణ

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ ఆదేశాల మేరకు, బీజేపీ కర్నూలు జిల్లా అధ్యక్షులు అక్కమ్మతోట రామకృష్ణ సూచనలతో శుక్రవారం కర్నూలు జిల్లా బుధవారపేటలోని పార్టీ కార్యాలయంలో జనతా వారధి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కోడుమూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు పరిగెల మురళీకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.ఈ సందర్భంగా ప్రజలు తమ ప్రాంతాలకు సంబంధించిన పలు సమస్యలను బీజేపీ నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలు అందించిన ప్రతి వినతిని సంబంధిత శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లి, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకునేలా కృషి చేస్తామని నాయకులు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా సీనియర్ నాయకులు, మహిళా మోర్చా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No :-9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com